http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 17 జనవరి 2026

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8     వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## డ్యూటీ ఎక్కేందుకు ససేమిరా అన్న ఇండిగో పైలట్

- విమానం నిలిచిపోవడంతో ప్రయాణికుల ఆగ్రహం
- ముంబై-థాయ్‌లాండ్ ఇండిగో ఫ్లైట్‌లో తీవ్ర గందరగోళం
- డ్యూటీ సమయం ముగియడంతో విమానం నడిపేందుకు పైలట్ నిరాకరణ
- సిబ్బందితో వాగ్వాదం.. విమానం డోర్‌ను తన్నిన ప్రయాణికులు
- అనుచితంగా ప్రవర్తించిన ఇద్దరిని దించివేసిన ఇండిగో సిబ్బంది
- ఆలస్యంగా గమ్యస్థానానికి చేరిన విమానం

# తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా

- "నిర్మల్ ప్రజలు ఇచ్చిన భరోసా, మద్దతు వల్లే సీఎం అయ్యాను
- ఆదిలాబాద్ జిల్లా పోరాటానికి, పౌరుషానికి గడ్డ
- బాసర ట్రిపుల్ ఐటీలోనే యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం
- పారిశ్రామికంగానూ ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తాం
- జిల్లాకు ఎయిర్ బస్ తీసుకొస్తాం.
- ప్రతి 3 నెలలకు ఒకసారి ప్రధాని వద్దకు వెళ్తున్నాం
- ఆయనకు ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చి.. అడగాల్సిన ప్రాజెక్టులు అడుగుతున్నాం



నిర్మల్

పాలమూరు జిల్లాతో సమానాంగా ఆదిలాబాద్ జిల్లాకు నిధులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల అనంతరం నిర్మల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. "నిర్మల్ ప్రజలు ఇచ్చిన భరోసా, మద్దతు వల్లే సీఎం అయ్యాను. ఆదిలాబాద్ జిల్లా పోరాటానికి, పౌరుషానికి గడ్డ. జల్, జంగల్, జమీన్ అంటూ కుమురం భీం కొట్లాడారు. ఈ జిల్లాలో జరగాల్సినంత అభివృద్ధి జరగలేదు. బాసర ట్రిపుల్ ఐటీలోనే యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. జిల్లాలోని ప్రజాప్రతినిధులంతా ఇందుకు సహకరించాలి. పారిశ్రామికంగానూ ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. జిల్లాకు ఎయిర్ బస్ తీసుకొస్తాం. ఎయిర్‌పోర్టు కోసం 10వేల ఎకరాల భూమిని సేకరించాలి. విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని - మిగతా3లో



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ

- హైదరాబాద్ రెండో దశ పనుల పురోగతిపై లేఖ రాసిన కేంద్ర మంత్రి
- మెట్రో రెండో దశ గురించి కేంద్ర మంత్రితో చర్చించానన్న కిషన్ రెడ్డి
- మెట్రో మొదటి దశను ఎల్ అండ్ టీ నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్న కేంద్ర మంత్రి

హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ పనుల పురోగతిపై ఆయన ఈ లేఖ రాశారు. మెట్రోను ఎల్ అండ్ టీ నుండి స్వాధీనం చేసుకుని రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహిస్తుందని మీరే ప్రకటించారని రేవంత్ రెడ్డికి గుర్తు చేశారు. మెట్రో రెండో దశ నిర్మాణం గురించి తాను కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను కలిసి చర్చించానని, అయితే ముందుగా మొదటి దశ మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకోవాలని ఆయన సూచించారని అన్నారు. ఇందుకు సంబంధించి నిర్ణయాలు, లావాదేవీలు పూర్తి కావాలని, ఆ తర్వాత రెండో - మిగతా3లో



## 20న కొత్త అధ్యక్షుడి పేరు ప్రకటించనున్న బీజేపీ

- ఈనెల 19న తేదీ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు
- బీజేపీ జాతీయ రిటర్నింగ్ ఆఫీసర్ కే లక్ష్మణ్ ఆ ఎన్నికకు సంబంధించిన షెడ్యూల్‌ను రిలీజ్
- ఒకవేళ అవసరం అయితే పోలింగ్ 20న తేదీన నిర్వహించనున్నారు

## కేఏపాల్‌కు అరుదైన గౌరవం

- అమెరికాలోని కాన్సాస్ స్టేట్ సెనేట్ సభను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు
- గ్లోబల్ పీస్ అంబాసిడర్ హోదాలో ఆహ్వానం అందుకున్న కేఏపాల్
- కాన్సాస్ సెనేట్ లో కేఏ పాల్ ప్రత్యేక ప్రసంగం...
- ప్రపంచ శాంతి కోసం ప్రార్థనలు.. యుద్ధాలన్నీ వెంటనే ఆగిపోవాలన్న పాల్
- భారత్, అమెరికా మధ్య బంధాలు బలోపేతం కావాలని ఆకాంక్ష



## భారీగా సొత్తు స్వాధీనం!

- ధరణి, భూభారతి కుంభకోణంలో 15 మంది అరెస్ట్..
- మరో తొమ్మిది మంది పరారీలో ఉన్నారు
- సుమారు ఒక కోటి రూపాయల విలువైన ఆస్తి పత్రాలు, ఒక కారు, రెండు ల్యాప్ టాప్స్, ఐదు డెస్క్ టాప్ కంప్యూటర్లు, 17 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం
- జనగామ జిల్లాలో 7 కేసులు, యాదాద్రి జిల్లాలో 15 కేసులు




హైదరాబాద్

రాష్ట్రంలో సంచలం సృష్టించిన ధరణి, భూభారతీ రిజిస్ట్రేషన్ల అక్రమాలకు పాల్పడిన ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టి రూ.3.90కోట్ల కుంభకోణంలో నిందితులుగా ఉన్న 15 మందిని జనగామ పోలీసులు అరెస్టు చేశారు. మరో తొమ్మిది మంది పరారీలో ఉన్నారు తెలిపారు. ఈ ముఠా సభ్యుల నుంచి రూ.63.19 లక్షల నగదు, బ్యాంక్‌లో రూ.1లక్ష, సుమారు ఒక కోటి రూపాయల విలువైన ఆస్తి పత్రాలు, ఒక కారు, రెండు ల్యాప్ టాప్స్, ఐదు డెస్క్ టాప్ కంప్యూటర్లు, 17 సెల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం - మిగతా3లో



## స్టార్టప్ ఇండియాకు పదేళ్లు..

- దేశ యువతపై ప్రధాని మోదీ ప్రశంసలు
- 'స్టార్టప్ ఇండియా' మిషన్‌కు పదేళ్లు పూర్తి
- దేశ యువత నిజమైన సమస్యలను పరిష్కరిస్తోందన్న మోదీ
- పదేళ్లలో 500 నుంచి 2 లక్షలకు పైగా చేరిన స్టార్టప్‌లు
- 125కు పైగా యూనికార్న్‌లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్
- స్టార్టప్‌లలో మహిళల భాగస్వామ్యం పెరిగిందన్న ప్రధాని

# స్పీకర్‌పై సుప్రీం గరం గరం

- స్పీకర్‌కు ఇదే చివరి అవకాశం..
- ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో సుప్రీంకోర్టు ఆగ్రహం
- అనర్హత వేటుపై తీసుకున్న చర్యలపై రెండు వారాల్లో అఫిడవిట్ ఇవ్వాలి
- తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా
- ఇప్పటికే చాలా సమయం ఇచ్చామని, ఇది చివరి అవకాశం
- ఇకపై నిర్ణయం తీసుకోకుంటే తీవ్రంగా వ్యవహరించాల్సి వస్తుందని ధర్మాసనం స్పష్టం



న్యూఢిల్లీ

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారంపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎమ్మెల్యే ఫిరాయింపులపై చర్యలు తీసుకోవాలంటూ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్కు సమయం ఇచ్చినా, ఇంకా పూర్తి నిర్ణయం తీసుకోకపోవడంపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇవాళ విచారణ చేపట్టిన ధర్మాసనం అసెంబ్లీ స్పీకర్‌కు మరో అవకాశం ఇచ్చింది. ఇప్పటికే చాలా సమయం ఇచ్చామని, ఇది చివరి అవకాశమని పేర్కొంది. ఇకపై నిర్ణయం తీసుకోకుంటే తీవ్రంగా వ్యవహరించాల్సి వస్తుందని ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది. కాగా వింటర్ వెకేషన్ తరువాత తొలిసారి ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై శుక్రవారం విచారణ చేపట్టింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ ధర్మాసనం ఈ కేసును విచారించింది. మరోవైపు 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలలో ఏడుగురిపై - మిగతా3లో

# కేఏపాల్‌కు అరుదైన గౌరవం

**న్యూఢిల్లీ :** కిలారి ఆనంద్ పాల్ ఇక్కడ కామెడీగా రాజకీయాలు చేస్తారు కానీ ఆయన అమెరికాలో చాలా సీరియస్‌గానే ఉంటారు. తాజాగా ఆయనకు అమెరికాలో అరుదైన గౌరవం లభించింది. అమెరికాలోని కాన్సాస్ స్టేట్ సెనేట్ సభను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. గ్లోబల్ పీస్ అంబాసిడర్ హోదాలో ఆహ్వానం అందుకున్న ఆయన, సభలో ప్రపంచ శాంతి స్థాపన కోసం గళమెత్తారు. భారత్ , మెరికా దేశాలు ప్రపంచానికి రెండు కళ్ల వంటివని, ఈ రెండు అగ్రదేశాలు సమన్వయంతో ముందుకెళ్తేనే విశ్వవ్యాప్తంగా శాంతి నెలకొంటుందని ఆయన ఈ సందర్భంగా నొక్కి చెప్పారు.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న 58 యుద్ధాల పట్ల కె.ఎ. పాల్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ యుద్ధాల కారణంగా కోట్లాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం, ట్రిలియన్ల కొద్దీ డాలర్ల ప్రజా ధనం వృధా కావడం మానవాళికి తీరని నష్టమని ఆయన సెనేట్ సభ్యులకు వివరించారు. ఈ విధ్వంసం ఆగిపోవాలని, దేశాల మధ్య వైషమ్యాలు తొలగిపోవాలని కోరుతూ ఆయన సెనేట్ సాక్షిగా ప్రత్యేక శాంతి ప్రార్థన చేశారు. యుద్ధాలకు వెచ్చించే వనరులను పేదరిక నిర్మూలనకు, అభివృద్ధికి మళ్లించాలని ఆయన కోరారు.భారత్–అమెరికా దేశాల మధ్య మైత్రి మరింత బలపడాల్సిన అవసరాన్ని పాల్ తన ప్రసంగంలో ప్రస్తావించారు. ప్రపంచ శాంతిని కాపాడటంలో రెండు దేశాలు కలిసికట్టుగా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. అమెరికా లాంటి అగ్రరాజ్యాల చట్టసభల్లో భారతీయుడిగా శాంతి సందేశాన్ని వినిపించడం



గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. ఆధ్యాత్మిక , రాజకీయ నాయకుడిగా ఆయన చేస్తున్న కృషిని గుర్తించి సెనేట్ సభ్యులు ఆయనకు సాదర స్వాగతం పలికారు.

**గ్లోబల్ పీస్ మిషన్ అధ్యక్షుడిగా కేఏ పాల్**

డాక్టర్ కె.ఎ. పాల్ స్థాపించిన గ్లోబల్ పీస్ మిషన్ ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా పనిచేస్తోంది. గత మూడు దశాబ్దాలకు పైగా ఈ మిషన్ ద్వారా ఆయన అనేక దేశాల అగ్రనేతలు, ప్రెసిడెంట్లు, ఆధ్యాత్మిక గురువులతో కలిసి శాంతి చర్చలు జరుపుతున్నారు. ముఖ్యంగా అంతర్యుద్ధాలతో అట్టుడుకుతున్న ఆఫ్రికా దేశాల్లోనూ, మధ్యప్రాచ్య దేశాల్లోనూ శాంతిని నెలకొల్పేందుకు ఈ మిషన్ కీలక పాత్ర పోషించింది. ఐక్యరాజ్యసమితి వంటి వేదికల ద్వారా యుద్ధాల వల్ల జరిగే ప్రాణ, ఆస్తి నష్టాలను వివరిస్తూ, దేశాల మధ్య వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ఈ మిషన్ నిరంతరం ప్రచారం చేస్తోంది. ఈ మిషన్ కేవలం శాంతి చర్చలకే పరిమితం కాకుండా, భారీ స్థాయిలో సామాజిక సేవా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తోంది. చారిటీ సిటీ వంటి ప్రాజెక్టుల ద్వారా వేలాది మంది అనాథ పిల్లలకు ఆశ్రయం కల్పించడం, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులకు తక్షణ సహాయం అందించడం ఈ సంస్థ చేస్తుంది. ప్రపంచంలోని 58 దేశాల్లో జరుగుతున్న ప్రస్తుత యుద్ధాలను ఆపివేసి, ఆ నిధులను ప్రపంచ ఆకలి కేకల నిర్మూలనకు మళ్లించాలన్నది గ్లోబల్ పీస్ మిషన్ ప్రధాన ఆశయం.

ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలన్నీ వెంటనే ఆగిపోవాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 58 ప్రధాన యుద్ధాలు జరుగుతున్నాయని, వీటి వల్ల లక్షలాది మంది ప్రాణాలు కోల్పోతుండగా, ట్రిలియన్ల డాలర్లు వృథా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికాలోని కాన్సాస్ స్టేట్ సెనేట్ (అసెంబ్లీ)లో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. యుద్ధాలను శాశ్వతంగా నిర్మూలించడంతోనే శాంతి సాధ్యమవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ప్రపంచ శాంతి కోసం ఆయన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భారత్, అమెరికా మధ్య సంబంధాలు మరింత బలోపేతం కావాలని పాల్ అన్నారు. ప్రపంచ శాంతి కోసం ఇరు దేశాలు కలిసి నాయకత్వం వహించాలని చెప్పారు. మానవ హక్కులు, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించడంలో భారత్, అమెరికాలు కీలక పాత్ర పోషించగలవని అన్నారు.

# స్టార్టప్ ఇండియాకు పదేళ్లు..

భారత యువత ఆవిష్కరణలు, నూతన ఆలోచనలతో నిజమైన సమస్యలను పరిష్కరించే మార్గంలో పయనిస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ప్రధాని ప్రారంభించిన 'స్టార్టప్ ఇండియా' మిషన్ పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం నాడు ఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ పదేళ్ల ప్రయాణం కేవలం ప్రభుత్వ కార్యక్రమ విజయం మాత్రమే కాదని, లక్షలాది యువత కలలు సాకారమైన ప్రయాణమని ఆయన అభివర్ణించారు. పదేళ్ల క్రితం దేశంలో 500 కంటే తక్కువ స్టార్టప్‌లు ఉండేవని, ఇప్పుడు ఆ సంఖ్య 2 లక్షలకు పైగా చేరిందని ప్రధాని గుర్తుచేశారు. అప్పట్లో కేవలం నాలుగు యూనికార్న్‌లు (ఒక బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువైన స్టార్టప్) ఉంటే, ఇప్పుడు 125కు పైగా క్రియాశీల యూనికార్న్‌లు ఉన్నాయని, ఈ అద్భుతమైన వృద్ధి ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని వివరించారు. ఈ ప్రగతితో భారత్, ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. ఈ స్టార్టప్‌లు డీప్ టెక్, స్పేస్ టెక్, డ్రోన్ టెక్, క్వాంటం టెక్, అగ్రిటెక్, ఏఐ/ఎంఎల్ వంటి 50కి పైగా రంగాల్లో పనిచేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థకు బలాన్ని స్తున్నాయని ప్రధాని అన్నారు. వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ కథనం ప్రకారం, ఈ స్టార్టప్‌లు దేశవ్యాప్తంగా 21 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలను సృష్టించాయి.



**అందరినీ కలుపుకొని వృద్ధి**

స్టార్టప్ ఇండియా మిషన్‌లో మహిళలు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని మోదీ అన్నారు. గుర్తింపు పొందిన స్టార్టప్‌లలో దాదాపు 45 శాతం వాటిలో కనీసం ఒక మహిళా డైరెక్టర్ లేదా భాగస్వామి ఉన్నారని తెలిపారు. అంతేకాకుండా, సుమారు సగం స్టార్టప్‌లు నాన్–మెట్రో నగరాల్లోనే ఉండటం, ఆవిష్కరణల కేంద్రాలుగా టైర్–2, 3 నగరాలు ఎదుగుతున్నాయనడానికి నిదర్శనమన్నారు. ఒకప్పుడు స్టార్టప్‌లను వైఫల్యానికి దారితీసే మార్గంగా, కేవలం సంపన్నుల పిల్లలకే పరిమితమైనవిగా చూసేవారని, కానీ స్టార్టప్ ఇండియా కార్యక్రమం ఈ దృక్పథాన్ని పూర్తిగా మార్చేసిందని తెలిపారు.

"నా ముందు కొత్తగా ఆవిర్భవిస్తున్న భారత్ భవిష్యత్తు కనిపిస్తోంది" అని స్టార్టప్ వ్యవస్థాపకులను ఉద్దేశించి మోదీ అన్నారు. "మీ కలలే ఈ దేశ ప్రగతికి చోదక శక్తి" అని కొనియాడారు.

**భవిష్యత్ లక్ష్యం తయారీ రంగం**

డిజిటల్ స్టార్టప్‌లు, సేవా రంగంలో మనం అద్భుతమైన విజయం సాధించామని, ఇప్పుడు తయారీ రంగంపై కూడా మన స్టార్టప్‌లు మరింత దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైందని ప్రధాని పిలుపునిచ్చారు. "ప్రపంచంలోనే అత్యుత్తమ నాణ్యతతో కొత్త ఉత్పత్తులను తయారు చేయాలి. సాంకేతికతలోనూ మనం ప్రత్యేకమైన ఆలోచనలతో ముందంజ వేయాలి. మీ ప్రతి ప్రయత్నంలో ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని నేను హామీ ఇస్తున్నాను" అని మోదీ భరోసా ఇచ్చారు. ఈ వృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న మద్దతును గుర్తుచేస్తూ, 'ఫండ్ ఆఫ్ ఫండ్స్ ఫర్ స్టార్టప్స్' 'క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ ఫర్ స్టార్టప్స్' 'స్టార్టప్ ఇండియా సీడ్ ఫండ్ స్కీమ్' వంటి పథకాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. జాతీయ స్టార్టప్‌ల దినోత్సవం మన ప్రజల ధైర్యం, ఆవిష్కరణల స్ఫూర్తి, వ్యవస్థాపక ఉత్సాహానికి ప్రతీక అని ప్రధాని తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. 'వికసిత భారత్ 2047' లక్ష్య సాధనలో స్టార్టప్‌ల పాత్ర కీలకమని స్పష్టం చేశారు.

## చట్టవిరుద్ధంగా వాకీ-టాకీల విక్రయం..
## 13 ఈ-కామర్స్ సైట్స్‌కు రూ.10 లక్షల చొప్పున జరిమానా

**న్యూఢిల్లీ:** చట్టవిరుద్ధంగా వాకీ–టాకీలు విక్రయిస్తున్న ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్‌లపై కేంద్ర వినియోగదారుల రక్షణ అథారిటీ (సీసీపీఏ) స్వయంగా చర్యలు చేపట్టింది. 13 ప్రముఖ ఈ–కామర్స్ సైట్స్‌కు రూ.10 లక్షల చొప్పున జరిమానా విధించింది. చిమియా, జియోమార్ట్, టాక్ ప్రో, మీషో, మాస్క్‌మ్యాన్ టాయ్స్, ట్రేడ్ ఇండియా, అంత్రిక్ష్ టెక్నాలజీస్, వర్ధాన్‌మార్ట్, ఇండియామార్ట్, మెటా ప్లాట్‌ఫామ్‌లు ఇంక్. (ఫేస్‌బుక్ మార్కెట్‌ప్లేస్), ఫ్లిప్‌కార్ట్, కృష్ణ మార్ట్, అమెజాన్ సంస్థలు 16,970కు పైగా చట్టవిరుద్ధంగా వాకీ–టాకీలు అమ్మినట్లు సీసీపీఏ గుర్తించింది. ఆయా ఈ–కామర్స్ సంస్థలు వినియోగదారుల రక్షణ చట్టం 2019, టెలికాం చట్టాలను ఉల్లంఘించినట్లు సీసీపీఏ ఆరోపించింది. ఎనిమిది సంస్థలకు తుది ఉత్తర్వులు జారీ చేసింది. వాటికి రూ.44 లక్షల జరిమానాలు విధించింది కాగా, మీషో, మెటా ప్లాట్‌ఫారమ్స్ ఇంక్. (ఫేస్‌బుక్ మార్కెట్‌ప్లేస్), ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌లపై రూ.10 లక్షల చొప్పున, చిమియా, జియోమార్ట్, టాక్ ప్రో, మాస్క్‌మ్యాన్ టాయ్స్‌లపై లక్ష చొప్పున జరిమానా విధించినట్లు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే తెలిపారు. మీషో, మెటా,



చిమియా, జియోమార్ట్, టాక్ ప్రో సంస్థలు జరిమానా చెల్లించినట్లు చెప్పారు. మిగిలిన ప్లాట్‌ఫామ్‌ల నుంచి జరిమానా చెల్లింపులు రావాల్సి ఉన్నదని వెల్లడించారు.

## ట్రంప్‌కు నోబెల్ బహుమతి బహూకరించిన మచాడో

**న్యూఢిల్లీ :** 2024 ఎన్నికల్లో తాను గెలిచానని, అయితే నిలకస్ మదురో ఆ ఫలితాలను వెల్లడించలేదని మారియా కొరినా మాచాడో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు తెలిపారు. తన నోబెల్ శాంతి బహుమతిని ట్రంప్‌నకు ఇచ్చారుఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం నాడు వెనిజులా ప్రతిపక్ష నాయకురాలు, నోబెల్ శాంతి బహుమతి విజేత మరియా కొరినా మచాడోను కలిశారు. వైట్‌హౌస్‌లో ఈ భేటీ సందర్భంగా మచాడో అమెరికా అధినేత ట్రంప్‌నకు తన నోబెల్ శాంతి బహుమతిని బహూకరించారు. వైట్ హౌస్ ఈ విషయాన్ని స్పష్టం చేసింది. అయితే ఇది ట్రంప్ వైఖరిలో పెద్ద మార్పుగా పరిగణించకూడదని కూడా స్పష్టం చేసింది.వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లెవిట్ వెనిజులా ప్రజల కోసం 'ధైర్యవంతురాలు, బలమైన స్వరంగా' ప్రతిపక్ష నాయకురాలు మచాడోను అభివర్ణించారు. అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ ఈ సమావేశం పట్ల సానుకూలంగా ఉన్నారని ఆమె అన్నారు. అయితే, ట్రంప్ ఇప్పుడు మచాడోను వెనిజులా నాయకురాలిగా భావిస్తున్నారా అని అడిగినప్పుడు, ట్రంప్ నిర్ణయం ఇప్పటికీ ఒకటేనని చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో మచాడోకు దేశంలో తగినంత మద్దతు లేదని ట్రంప్ భావిస్తున్నారని ఆమె తెలిపారు. భవిష్యత్తులో వెనిజులాలో నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలని డొనాల్ట్ ట్రంప్ కోరుకుంటున్నారని లెవిట్ చెప్పారు. అయితే, ఈ ఎన్నికలు ఎప్పుడు జరగవచ్చో ఆమె చెప్పలేదు. ట్రంప్‌తో సమావేశం తర్వాత మచాడో మీడియాకు మాట్లాడుతూ.. ట్రంప్‌నకు తన నోబెల్ శాంతి బహుమతిని అందజేసినట్లు చెప్పారు. దీనిని 'మా స్వాతంత్ర్యానికి ఆయన ప్రత్యేక మద్దతుకు గుర్తింపు' అని మచాడో పేర్కొన్నారు.వైట్ హౌస్ నుంచి బయటకు వచ్చిన తరువాత మచాడో బయట నిల్చుని ఉన్న తన మద్దతుదారులను కలిశారు. 'మేము అధ్యక్షుడు ట్రంప్‌ను నమ్మవచ్చు.' దీనిపై ఆమె మద్దతుదారులు 'థాంక్యూ ట్రంప్' అని నినాదాలు చేశారు.ఈ సమావేశం రెండు వారాల కిందట అమెరికా సైన్యం వెనిజులా మాజీ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోర్స్‌ను రాజధాని కారకాస్ నివాసం నుండి అరెస్ట్ చేసి న్యూయార్క్‌కు తరలించిన తరువాత జరిగింది. మదురో, ఆయన భార్యపై డ్రగ్స్ అక్రమ రవాణా ఆరోపణలు ఉన్నాయి. మచాడో కూటమి 2024 అధ్యక్ష ఎన్నికల్లో గెలిచినట్లు పేర్కొంది. కానీ అధ్యక్షుడు మదురో ఫలితాలను అంగీకరించడానికి నిరాకరించారు.ట్రంప్ మచాడోను కలిసినప్పటికీ, గతంలో ఆమె నాయకత్వ సామర్థ్యంపై ప్రశ్నలు లేవనెత్తారని తెలిసిందే. ప్రస్తుత తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌తో కలిసి పనిచేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ట్రంప్ పేర్కొన్నారు. రోడ్రిగ్జ్ మాజీ ఉపాధ్యక్షురాలు, ప్రస్తుతం ప్రభుత్వ పాలన చూసుకుంటున్నారు.అమెరికా ప్రస్తుతం వెనిజులా చమురు రంగంపై ఒత్తిడి పెంచుతోంది.

## అయోధ్య నుండి పూరి.. ఐఆర్సీటీసీ గోల్డెన్ ఆఫర్

**న్యూఢిల్లీ:** దేశంలోని ప్రయాణికుల సౌకర్యార్థం భారతీయ రైల్వే కేటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐఆర్‌సీటీసీ)తరచూ సరికొత్త ప్యాకేజీలను ప్రకటిస్తూ ఉంటుంది. ఇందులో భాగంగా తాజాగా 'భారత్ గౌరవ్ టూరిస్ట్ రైలు' ద్వారా ఒక ఆధ్యాత్మిక యాత్రను ప్రకటిచింది. తొమ్మిది రాత్రులు, 10 పగటి రోజులు సాగే ఈ సుదీర్ఘ యాత్ర ఫిబ్రవరి 5వ తేదీన ప్రారంభమై, ఫిబ్రవరి 14వ తేదీతో ముగుస్తుంది. ఈ యాత్ర చేయాలనుకునేవారు గయ, పూరి జగన్నాథ ఆలయం, కోణార్క్ సూర్య దేవాలయం, కోల్‌కతా, గంగాసాగర్, బైద్యనాథ్ ధామ్, వారణాసి, అయోధ్య తదితర ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శించవచ్చు.ఈ ప్రత్యేక పర్యాటక రైలు ఆగ్రా కాంట్ రైల్వే స్టేషన్ నుండి బయలుదేరుతుంది. ప్రయాణికులు ఈ పర్యటనలో గయలోని విష్ణుపాద ఆలయం, పూరిలోని జగన్నాథ స్వామి ఆలయం, కోణార్క్‌లోని సూర్య దేవాలయం, కోల్‌కతాలోని గంగాసాగర్, జసిదిహ్‌లోని బైద్యనాథ్ ధామ్, వారణాసిలోని కాశీ విశ్వనాథ ఆలయం, అయోధ్యలోని శ్రీరామ జన్మభూమి, హనుమాన్ గర్హి తదిరత పవిత్ర క్షేత్రాలను దర్శించుకోవచ్చు. ఈ రైలులో మొత్తం 767 సీట్లు అందుబాటులో ఉన్నాయి వీటిలో 2 ఏసీ విభాగంలో 49, 3 ఏసీ విభాగంలో 70, స్లీపర్ క్లాస్‌లో 648 సీట్లు ఉన్నాయి. ఈ టూర్ ప్యాకేజీలో భాగంగా ప్రయాణికులకు సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ లేదా స్లీపర్ క్లాస్ ప్రయాణ సౌకర్యంతో పాటు అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో శాకాహార భోజనం అందిస్తారు. అలాగే స్థానిక ప్రాంతాల సందర్శన కోసం ఏసీ లేదా నాన్–ఏసీ బస్సుల సౌకర్యం ఉంటుంది. ధరల విషయానికి వస్తే ఎకానమీ (స్లీపర్) క్లాస్‌కు ఒక్కొక్కరికి రూ. 19,110, స్టాండర్డ్ (థర్డ్ ఏసీ) క్లాస్‌కు రూ. 31,720, కంఫర్ట్ (సెకండ్ ఏసీ) క్లాస్‌కు ₹41,980 గా నిర్ణయించారు. ఐదేళ్ల నుండి 11 ఏళ్ల లోపు పిల్లలకు స్వల్ప రాయితీతో కూడిన ధరలు వర్తిస్తాయి. ఈ ఆధ్యాత్మిక యాత్రను బుక్ చేసుకోవాలనుకునే భక్తులు ఐఆర్సీటీసీ అధికారిక వెబ్‌సైట్ ఒ్ఒ్ఒ.అతీషేఔశీబతీఅం.ఎశీఎ ద్వారా ఆన్‌లైన్‌లో టిక్కెట్లు రిజర్వ్ చేసుకోవచ్చు. ప్రయాణికుల ఆర్థిక వెసులుబాటు కోసం ఈ ప్యాకేజీని ఈఎంఐ (ఈఎంఐ) పద్ధతిలో కూడా పొందే అవకాశం కల్పించారు. ఐఆర్సీటీసీ పోర్టల్‌లో అందుబాటులో ఉన్న ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకుల ద్వారా సులభ వాయిదాల పద్ధతిలో నగదు చెల్లించే వెసులుబాటు ఉంది. తక్కువ ఖర్చుతో దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలను సందర్శించాలనుకునే వారికి ఇది ఒక గొప్ప అవకాశం అని ఐఆర్‌సీటీసీ తెలిపింది.

## డ్యూటీ ఎక్కేందుకు ససేమిరా అన్న ఇండిగో పైలట్



ముంబై నుంచి థాయ్‌లాండ్‌లోని క్రాబీకి వెళ్లాల్సిన ఇండిగో విమానంలో గురువారం తీవ్ర గందరగోళం నెలకొంది. తన డ్యూటీ సమయం ముగిసిపోవడంతో విమానాన్ని నడిపేందుకు పైలట్ నిరాకరించడమే ఇందుకు కారణం. దీంతో గంటల తరబడి విమానం కదలకపోవడంతో ప్రయాణికుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళితే, ఇండిగో ఫ్లైట్ 6ఇ 1085 గురువారం ఉదయం 4:05 గంటలకు ముంబై నుంచి బయలుదేరాల్సి ఉంది. అయితే, మరో విమానం ఆలస్యంగా రావడం, ఎయిర్ ట్రాఫిక్ రద్దీ వంటి కారణాలతో ఇది ఇప్పటికే మూడు గంటలకు పైగా ఆలస్యమైంది. ప్రయాణికులను విమానంలోకి ఎక్కించిన తర్వాత కూడా టేకాఫ్ కాకపోవడంతో వారి సహనం నశించింది. డ్యూటీ సమయం ముగిసిందని పైలట్ చెప్పడంతో వారు సిబ్బందితో తీవ్ర వాగ్వాదానికి దిగారు. సోషల్ మీడియా వీడియోల ప్రకారం, కొందరు ప్రయాణికులు "పైలట్ ఎలుకలా ఎందుకు దాక్కుంటున్నాడు?" అని అరవగా, మరొకరు విమానం డోర్‌ను కాలితో తన్నుతూ కనిపించారు. పైలట్‌పై దాడి చేయాలంటూ కొందరు మాట్లాడుకోవడం కూడా కలకలం రేపింది. ఈ ఘటనపై ఇండిగో సంస్థ ఒక ప్రకటన విడుదల చేసింది. భద్రతా నిబంధనల ప్రకారం పైలట్ డ్యూటీ సమయం ముగియడంతో విమానం నడపలేదని స్పష్టం చేసింది. వేచి ఉన్న సమయంలో ప్రయాణికులకు ఆహారం, ఇతర సదుపాయాలు అందించామని పేర్కొంది. అయితే, అనుచితంగా ప్రవర్తించిన ఇద్దరు ప్రయాణికులను విమానం నుంచి దించివేసి భద్రతా సిబ్బందికి అప్పగించినట్లు తెలిపింది. ఈ ప్రక్రియ వల్ల విమానం మరింత ఆలస్యమైంది. చివరికి ఆ విమానం మధ్యాహ్నం 1 గంట సమయంలో క్రాబీలో సురక్షితంగా ల్యాండ్ అయింది. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి ఇండిగో విచారం వ్యక్తం చేసింది.

## 20న కొత్త అధ్యక్షుడి పేరు ప్రకటించనున్న బీజేపీ

**న్యూఢిల్లీ:** భారతీయ జనతా పార్టీకి కొత్త అధ్యక్షుడు రానున్నారు. ఈనెల 19వ తేదీ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేయనున్నారు. 20వ తేదీన పార్టీ కొత్త అధ్యక్షుడి పేరును ప్రకటించనున్నారు. బీజేపీ జాతీయ రిటర్నింగ్ ఆఫీసర్ కే లక్ష్మణ్ ఆ ఎన్నికకు సంబంధించిన షెడ్యూల్‌ను రిలీజ్ చేశారు. జనవరి 19వ తేదీన మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల మధ్య నామినేషన్ దాఖలు చేసుకోవాలి. ఇక సాయంత్రం 5 నుంచి 6 గంటల మధ్య నామినేషన్ విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పించారు. ఒకవేళ అవసరం అయితే పోలింగ్ 20వ తేదీన నిర్వహించనున్నారు. ఆ రోజే కొత్త అధ్యక్షుడి పేరును ప్రకటిస్తామన్నారు. అయితే పార్టీ వర్గాల ప్రకారం ప్రస్తుతం బీజేపీ జాతీయ తాత్కాలిక అధ్యక్షుడిగా ఉన్న నితిన్ నబిన్ ఆ పదవిని గెలుచుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. జేపీ నడ్డా స్థానంలో నబిన్ ఆ బాధ్యతలు చేపట్టే ఛాన్సు ఉన్నది. నితిన్ నబిన్‌కు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా అండ ఉన్నది.

## 'బీఎంసీ' ఓట్ల లెక్కింపు వేళ..
## రాహుల్ సంచలన వ్యాఖ్యలు

ముంబై: మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపులో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి ఆధిక్యం దిశగా దూసుకుపోతోంది. ఇటువంటి తరుణంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల సంఘం (ఈసీ) తీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. పౌరులను తప్పుదోవ పట్టిస్తూ (గ్యాస్‌లైటింగ్), ఎన్నికల సంఘం వ్యవహరిస్తున్న తీరు కారణంగానే మన ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని రాహుల్ ఆరోపించారు. 'ఓటు చోరీ అనేది ముమ్మాటికీ దేశద్రోహ చర్యే' అంటూ రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మహారాష్ట్రవ్యాప్తంగా కౌంటింగ్ ఉత్కంఠగా సాగుతున్న వేళ, ప్రజాస్వామ్య విలువల పతనంపై రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలు పెను దుమారం రేపుతున్నాయి. కాగా బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) ఎన్నికల ఓట్ల లెక్కింపులో బీజేపీ–శివసేన (మహాయుతి) కూటమి స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. ప్రాథమిక సమాచారం ప్రకారం, మహాయుతి కూటమి దాదాపు 52 వార్డుల్లో ముందంజలో ఉంది. పోస్టల్ బ్యాలెట్లలో బీజేపీ 35 స్థానాల్లో, ఏక్‌నాథ్ షిండే వర్గపు శివసేన 17 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతున్నాయి. ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) 22 స్థానాల్లో, రాజ్ థాకరేకు చెందిన మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎంఎన్‌ఎస్) 8 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ కేవలం 4 స్థానాల్లో మాత్రమే ఆధిక్యాన్ని కనబరుస్తూ వెనుకబడిపోయింది. అయితే అధికారిక ఫలితాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఇంకా వెల్లడించాల్సి ఉంది. కాగా ముంబై నగరానికి అత్యంత కీలకమైన ఈ స్థానిక సంస్థల ఎన్నికలు సుదీర్ఘ విరామం తర్వాత జరిగాయి. చివరిసారిగా 2017లో బీఎంసీ ఎన్నికలు జరగగా, అప్పుడు ఎన్నికైన మేయర్ కిషోరి పెడ్నేకర్ పదవీకాలం 2022 మార్చితోనే ముగిసింది. ఎనిమిదేళ్ల గ్యాప్ తర్వాత ఎన్నికలు జరగడం, నాలుగేళ్ల తర్వాత ముంబై నగరానికి కొత్త మేయర్ రాబోతుండటంతో ఈ ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# నల్గొండకు కార్పొరేషన్ హోదా

**నల్గొండ :** నల్గొండ జిల్లాకు మహర్దశ పట్టనుంది. జిల్లాకు కార్పొరేషన్ హోదా కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. దీనిపై తాజాగా కీలక అప్డేట్ వచ్చింది. నల్గొండను కార్పొరేషన్‌గా మారుస్తున్న అంశంపై తాజాగా అధికారిక గెజిట్ విడుదల చేసింది. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. దీనివల్ల పాలనపరంగా అధికారాలు పెరిగి, అభివృద్ధికి నిధులు, పథకాలు నేరుగా అందనున్నాయి. మేయర్, డిప్యూటీ మేయర్ వ్యవస్థతో పాటు మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం కానుంది.నల్గొండ మున్సిపాలిటీ ఇకపై కార్పొరేషన్‌గా మారనున్న సంగతి తెలిసిందే. జిల్లా కేంద్రానికి కార్పొరేషన్ హోదాను కల్పిస్తూ ప్రభుత్వం కొన్ని రోజుల క్రితం నిర్ణయం తీసుకుంది. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చొరవతో నల్గొండను కార్పొరేషన్‌గా మార్చేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తాజాగా దీనిపై కీలక అప్‌డేట్ వచ్చింది. నల్గొండను కార్పొరేషన్‌గా మారుస్తూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది.ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి కే. శ్రీదేవి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపాలిటీగా ఉన్న నల్గొండను కార్పొరేషన్‌గా మార్చడం వల్ల పాలనాపరంగా నల్గొండకు ఎక్కువ అధికారాలు దక్కుతాయి. అలాగే దాని విస్తృతి పెరిగే అవకాశం ఉంది. ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిధులు పెరగనుండటంతో పాటు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు నేరుగా అందే అవకాశం ఉంది. అలాగే కొత్త డివిజన్లను పునర్వ్యవస్థీకరించనున్నారు.నల్గొండ కార్పొరేషన్‌గా మారడంతో.. ఇకపై ఇక్కడ మేయర్, డిప్యూటీ మేయర్ వ్యవస్థ అమలులోకి రానుంది. కమిషనర్ స్థాయి అధికారుల వ్యవస్థ అమల్లోకి రావడంతో పాలన మరింత బలోపేతం కానుంది. నల్గొండను



కార్పొరేషన్‌గా మార్చడం వల్ల ఈ ప్రాంతంలో రహదారులు, మురుగు నీరు, తాగు నీరు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల కల్పన వేగవంతం అవుతుంది. పట్టణ ప్రణాళిక (టౌన్ ప్లానింగ్)లో కార్పొరేషన్ నిబంధనలు అమలు అవుతాయి. ట్రేడ్ లైసెన్స్, ఆస్తి పన్ను విధానాల్లో మార్పులు జరుగుతాయి. త్వరలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నల్గొండ కార్పొరేషన్‌కు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు.తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించేందుకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. దీనిలో భాగంగా రాష్ట్రంలోని 121 మున్సిపాలిటీలు, 10 కార్పొరేషన్లకు సంబంధించి రిజర్వేషన్లను ఖరారు చేస్తూ బుధవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ రిజర్వేషన్ల ప్రక్రియలో భాగంగా పాటించాల్సిన మార్గదర్శకాలు, నియమ, నిబంధనలపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. జనవరి 17న ఏ ఏ స్థానాలను.. ఏ ఏ వర్గాలకు కేటాయిస్తారనే దానిపై తుది నిర్ణయం వెలువడే అవకాశం ఉంది అంటున్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా నల్గొండకు కూడా ఎలక్షన్ నిర్వహిస్తారు

# ఖమ్మం జిల్లాల్లో భారీగా కోడి పందేలు

**ఖమ్మం :** సంక్రాంతి పండుగ వేళ తెలంగాణ-ఆంధ్ర సరిహద్దుల్లో కోడి పందాల జోరు శిఖర స్థాయికి చేరింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడుకు సమీపంలోని ఏలూరు జిల్లా గ్రామాల్లో పందెం రాయుళ్లు లక్షల్లో బెట్టింగ్ కాస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో పోలీసుల నిఘా పెరగడంతో, వేలాది మంది జూదరులు కారుల్లో ఆంధ్ర వైపు తరలివెళ్తున్నారు. మామిడి, పామాయిల్ తోటల్లో ఫ్లడ్ లైట్ల మధ్య రాత్రిపూట కూడా పందాలు సాగుతున్నాయి. కోడి కత్తుల పోరుతో పాటు పేకాట, గుండాట వంటి జూదాలు కూడా జోరుగా నడుస్తున్నాయి.సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు తెలుగు రాష్ట్రాల్లో పండుగ సందడి కంటే కోడి పందాల జోరే ఎక్కువగా కనిపిస్తుంది. ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో ఈసారి పందాల వేడి శిఖర స్థాయికి చేరింది. తెలంగాణలో పోలీసులు నిఘా పెంచడంతో.. పందెం రాయుళ్లు పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ సరిహద్దు గ్రామాలకు క్యూ కట్టారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలానికి ఆనుకుని ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలు ఈసారి కోడి పందాలకు ప్రధాన కేంద్రాలుగా మారాయి. ఏలూరు జిల్లాలోని కుక్కునూరు, చీరవల్లి, శ్రీధర్ వేలేరు, వేలేరుపాడు మండలం మేడేపల్లి వంటి గ్రామాల్లో బుధవారం ఉదయం నుంచే పందాలు మొదలయ్యాయి. కొన్ని చోట్ల స్థానిక ప్రజాప్రతినిధులే స్వయంగా ఈ పందాలను ప్రారంభించడం గమనార్హం.
మామిడి తోటలు, పామాయిల్ తోటలు పందెం వేదికలుగా మారిపోయాయి. రాత్రి వేళల్లో కూడా పందాలు నిర్వహించేందుకు ఫ్లడ్ లైట్లు, జనరేటర్లు సిద్ధం చేశారు. సంక్రాంతి సమయంలో కోడి పందాలు అనేది కేవలం వినోదం మాత్రమే కాదు.. దీని వెనుక ఒక పెద్ద ఆర్థిక వ్యవస్థ నడుస్తుంది. పందెం కోళ్లను పెంచడం ఒక ప్రత్యేక కళ. వీటికి బాదం, పిస్తా, జీడిపప్పు వంటి బలవర్ధకమైన ఆహారంతో పాటు మాంసాహారాన్ని కూడా ఇస్తుంటారు. ఒక్కో పందెం కోడి ధర వేల నుంచి లక్షల రూపాయల వరకు ఉంటుంది.కోడి కాళ్లకు కట్టే కత్తులను ప్రత్యేకంగా తయారు చేస్తారు. వీటిని 'కోడి కత్తులు' అంటారు. ఈ కత్తులు ఎంత పదునుగా ఉంటాయంటే.. తగిలితే క్షణాల్లో ప్రత్యర్థి కోడి



ప్రాణాలు కోల్పోతుంది. పందెం రాయుళ్ల కోసం నిర్వాహకులు ప్రత్యేకంగా విందులు, విలాసాలు ఏర్పాటు చేస్తారు. తెలంగాణలోని భద్రాద్రి, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల నుంచి వందల సంఖ్యలో కార్లలో ధనవంతులు, వ్యాపారులు ఏపీకి తరలివెళ్లారు. కోడి పందాలు జరిగే చోట కేవలం పందాలే కాకుండా పేకాట, గుండాట వంటి ఇతర జూదాలు కూడా జోరుగా సాగుతున్నాయి. దీని వల్ల సామాన్యులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఒక్కో పందెంలో లక్షల రూపా యలు ఓడిపోవడంతో చాలా కుటుంబాలు అప్పుల పాలు అవుతున్నాయి. కొంతమంది తమ ఆస్తులను, భూములను కూడా అమ్మేసుకుంటున్న పరిస్థితి కనిపిస్తోంది.సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశతో యువత ఈ జూదానికి బానిస అవుతున్నారు. ఇది వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపు తోంది. జూదంలో సంపాదనంతా పోవడంతో భార్యాభర్తల మధ్య గొడవలు రావడం, కుటుంబాలు విచ్ఛిన్నం కావడం వంటి సంఘటనలు పెరుగుతున్నాయి. తెలంగాణ వైపు పోలీసులు అడుగడుగునా తనిఖీలు చేపట్టినప్పటికీ.. పందెం రాయుళ్లు దొడ్డిదారిన సరిహద్దులు దాటుతున్నారు.ఏపీ సరిహద్దుల్లో పోలీసులు పెద్దగా పట్టించుకోకపోవడంతో నిర్వాహకులు స్వేచ్ఛగా పందాలు నిర్వహిస్తున్నారు. ఇనుప తీగలతో కంచెలు వేసి, కేవలం డబ్బులు కాచే వారిని మాత్రమే లోపలికి అనుమతిస్తూ రహస్యంగా వ్యవహారాలు నడుపుతున్నారు. ఒక్క రోజులోనే సరిహద్దుల్లో సుమారు రూ. 5 నుంచి 10 కోట్ల వరకు చేతులు మారినట్లు అంచనా. సంప్రదాయం పేరుతో జరుగుతున్న ఈ జూదం వల్ల అనేక మంది సామాన్యులు వీధిన పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

# వ్యవసాయ భూముల్లో అక్రమ రిజిస్ట్రేషన్లు

**మహబూబ్ నగర్ :** తెలంగాణలో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ల అక్రమాల విచారణ రెవెన్యూ అధికారులను కలవరపెడుతోంది. 2021-2025 మధ్య కాలంలో జనగామ, రంగారెడ్డి వంటి కీలక జిల్లాల్లో పనిచేసిన తహసీల్దార్లు ఇప్పుడు ఏసీబీ విచారణకు భయపడుతున్నారు. ధరణి పోర్టల్ ద్వారా జరిగిన లావాదేవీల్లో చలానాల మాయాజాలం, నిబంధనల ఉల్లంఘనలపై ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కమిటీ ఆడిటింగ్ నిర్వహిస్తోంది. ఇప్పటికే పలువురు రైతులకు నోటీసులు జారీ కాగా.. సంక్రాంతి తర్వాత అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.తెలంగాణలో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన అక్రమాల విచారణ ఇప్పుడు రెవెన్యూ శాఖలో పెను తుపానును సృష్టిస్తోంది. ప్రధానంగా భూముల క్రయవిక్రయాల్లో జరిగిన లావాదేవీలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని నియమించడంతో.. గతంలో కీలక జిల్లాల్లో పనిచేసిన అధికారులు ఇప్పుడు వణికిపోతున్నారు.ముఖ్యంగా 2021 నుండి 2025 మధ్య కాలంలో జనగామ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో పనిచేసిన తహసీల్దార్లు, ఇతర రెవెన్యూ సిబ్బందిలో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ విచారణ కమిటీలో అవినీతి నిరోధక శాఖ అధికారులు కూడా సభ్యులుగా ఉండటమే ఇందుకు ప్రధాన కారణం. గతంలో తాము చేసిన భూముల బదిలీలు లేదా రిజిస్ట్రేషన్లలో ఏవైనా సాంకేతిక లోపాలు ఉన్నాయా అనే కోణంలో సిబ్బంది ఆరా తీస్తున్నారు.ఈ కేసు ఒక ప్రాంతానికో



లేదా ఒక అధికారికి సంబంధించినది మాత్రమే కాదు. రాష్ట్రవ్యాప్తంగా ధరణి పోర్టల్ ద్వారా జరిగిన రిజిస్ట్రేషన్లలో అనేక లోపాలు ఉన్నట్లు ప్రభుత్వం ప్రాథమికంగా గుర్తించింది. రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించినట్లు తప్పుడు చలానాలను సృష్టించడం లేదా ఒకే చలానాను ఒకటి కంటే ఎక్కువ సార్లు ఉపయోగించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. విచారణలో భాగంగా ఇప్పటికే అనేకమంది భూ యజమానులకు, రైతులకు రెవెన్యూ శాఖ నోటీసులు పంపింది. వారి నుంచి ఆర్థిక లావాదేవీల వివరాలను సేకరిస్తోంది. భూ పరిపాలన ప్రధాన కమిషనర్ కార్యాలయం నుంచి ప్రతి రిజిస్ట్రేషన్ లావాదేవీని క్షుణ్ణంగా ఆడిటింగ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా లావాదేవీల్లో తేడాలు వచ్చిన వివరాలను నేరుగా ఆయా జిల్లాల కలెక్టర్లకు పంపారు.
ప్రస్తుతానికి ప్రభుత్వం నియమించిన కమిటీ కేవలం ఆధారాల సేకరణలో నిమగ్నమై ఉంది. సంక్రాంతి పండుగ ముగిసిన తర్వాత ఈ విచారణ ప్రక్రియ మరింత వేగవంతం కానుంది. పోలీసులు ఇప్పటికే కొందరు నిందితులను అదుపులోకి తీసుకుని విచారిస్తుండటంతో.. వారిచ్చే సమాచారం ఆధారంగా రెవెన్యూ అధికారులకు కూడా నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది.కలెక్టర్ల పర్యవేక్షణలో జరుగుతున్న ఈ ఆడిటింగ్‌లో 90 శాతం నివేదికలు ఇప్పటికే ప్రభుత్వానికి అందాయి. కొన్ని చోట్ల చిన్నపాటి పొరపాట్లు జరిగినట్లు అధికారులు అంగీకరిస్తున్నప్పటికీ.. ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి కొట్టే స్థాయిలో అక్రమాలు జరిగాయా లేదా అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ కేసు తేలే వరకు తహసీల్దార్ల కార్యాలయాల్లో పని చేస్తున్న సిబ్బందికి కంటిమీద కునుకు లేకుండా పోయింది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ

-మొదటిపేజీ తరువాయి

దశ మెట్రో నిర్మాణంపై కేంద్రం చర్యలు తీసుకుంటుందని అన్నారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ నిర్మాణానికి కేంద్రం అంగీకరించిందని ఆ లేఖలో కిషన్ రెడ్డి పేర్కొన్నారు. మెట్రో మొదటి దశను ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడం, రెండో దశకు సన్నాహాల కోసం కేంద్రం, రాష్ట్రం కలిసి సంయుక్తంగా కమిటీ ఏర్పాటు చేయడంపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయించినట్లు కూడా ఖట్టర్ తనకు తెలిపారని అన్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇద్దరు, కేంద్ర ప్రభుత్వం తరఫున ఇద్దరు అధికారులతో కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారని, కానీ ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారుల పేర్లను ప్రతిపాదించలేదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం అధికారుల పేర్లను పంపించాలని కోరారు.

## తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరినైనా కలుస్తా

-మొదటిపేజీ తరువాయి

ఆహ్వానిద్దాం. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టాల్సిందే.. ఆదిలాబాద్ జిల్లాకు నీరు ఇవ్వాల్సిందే. ప్రతి 3 నెలలకు ఒకసారి ప్రధాని వద్దకు వెళ్తున్నాం. ఆయనకు ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చి.. అడగాల్సిన ప్రాజెక్టులు అడుగుతున్నాం. మోదీని పదే పదే కలుస్తున్నానని కొంత మంది విమర్శిస్తున్నారు. రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఎవరు ఇస్తారు.. ప్రధాని కాదా? ప్రధానిని కలవకపోతే నిధులు, ప్రాజెక్టులు ఎలా వస్తాయి. పదేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వాన్ని గత ప్రభుత్వం అడగలేదు. అడగకపోతే రాష్ట్రానికి ఏం కావాలో కేంద్రానికి ఎలా తెలుస్తుంది. పైరవీలు చేయను.. పర్సనల్ ఎంజెడా లేదు.. రాష్ట్ర అభివృద్ధి కోసం, నిధుల కోసం.. ప్రధాని మోదీ, అమిత్ షా సహా ఎవరినైనా కలుస్తా. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధే అందరి లక్ష్యం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు ఈ ఆలోచన చేయకపోవడం వల్లే.. తెలంగాణకు తీరని నష్టం జరిగింది. రాష్ట్ర భాజపా నేతలు కూడా ప్రధాని మోదీని కలిసి రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు తేవాలి. నిర్మల్ జిల్లాకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు చేస్తున్నాం. నాగోబా జాతరకు రూ.22కోట్లు మంజూరు చేసి అభివృద్ధి చేస్తాం. సమ్మక్క-సారలమ్మ జాతరకు రూ.300 కోట్లు కేటాయించి పునర్నిర్మాణం చేశాం. ప్రపంచ పెట్టుబడులకు హైదరాబాద్ స్వర్గధామంగా మారింది. పెట్టుబడుల కోసం మేం ప్రయత్నిస్తుంటే.. స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పదేళ్లు అధికారాన్ని అనుభవించి రూ.8లక్షల కోట్లు అప్పు చేశారు.. రూ. వేల కోట్లు దోపిడీ చేశారు" అని సీఎం అన్నారు.

## భారీగా సొత్తు స్వాధీనం!

-మొదటిపేజీ తరువాయి

చేసుకున్నారు. ధరణి, భూ భారతీ కుంబకోణంతో సంబంధమున్న 15 మందిని పోలీసులు అరెస్టు చేసి వారి వివరాలు వెల్లడించారు. అరెస్టైన వారిలో 1.పసునూరి బసవ రాజు, వయసు: 32 సంవత్సరాలు (యాదాద్రి జిల్లా), 2. జెల్లా పాండ, వయసు: 46 సంవత్సరాలు (యాదాద్రి జిల్లా) 3. మహేశ్వరం గణేష్ కుమార్, వయసు: 39 సంవత్సరాలు (యాదాద్రి జిల్లా) 4. గాజులపాటి శ్రీనాథ్, వయసు: 35 సంవత్సరాలు (జనగామ), 5. యెనగంధుల వెంకటేష్, (జనగామ), 6. కోదురి శ్రావణ్ వయసు: 35 సంవత్సరాలు (జనగామ), 7. కొలిపాక సతీష్ కుమార్ వయసు: 36 సంవత్సరాలు, కొడకండ్ల (ఎం), జనగామ. 8. తడూరి రంజిత్ కుమార్ వయసు 39 సంవత్సరాలు, నర్మెట్ట, జనగామ. 9. దుంపల కిషన్ రెడ్డి, వయసు: 29 సంవత్సరాలు, ఆత్మకూర్ (ఎం), యాదాద్రి జిల్లా, 10. దశరథ మేఘావత్ వయసు: 28 సంవత్సరాలుతురుపల్లి. 11. నారా భాను ప్రసాద్, వయసు: 30 సంవత్సరాలు, యాదగిరిగుట్ట, 12. గొపగాను శ్రీనాథ్, వయసు: 32 సంవత్సరాలు, శివ కుమార్, వయస్సు 33, అమంగల్, నల్లగొండ. 13. ఒగ్గు కర్నాకర్, వయసు: 42 సంవత్సరాలు, యాదాద్రి జిల్లా. 14. కమల్ల 15. అలేటి నాగరాజు, వయస్సు 32, (యాదాద్రి జిల్లా)కు చెందిన వారు ఉన్నారని పోలీసులు గుర్తించారు. భారీ కుంభకోణానికి పాల్పడిన నిందితులు వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలను మీడియాకు వెల్లడించారు. 'ప్రధాన నిందితులైన పసునూరి బసవరాజు, జెల్లా పాండు ఇరువురు యాదాద్రి-భువనగిరి జిల్లా యాదగిరి గుట్టలో అన్‌లైన్ సర్వీస్ నిర్వహించేవారు. నిందితుల్లో ఒకడైన గణేష్ తనకు తాను అన్‌లైన్ సెంటర్లతో పరిచయం చేసుకోని చెల్లించాల్సన మొత్తాన్ని ఏన్.ఆర్.ఐ ఖాతా ద్వారా పే చేస్తానని నమ్మించి.. రైతుల నుండి మొత్తం డబ్బులను మీ సేవ వ్యక్తుల ద్వారా వసూలు చేయించేవాడు. అలా వసూలు చేసిన డబ్బును అన్‌లైన్ సర్వీస్ వ్యక్తులకు, మధ్యవర్తులకు కమిషన్ చొప్పున డబ్బు అందజేస్తూ ఈ చలాన్లను ప్రధాన నిందితుడికి పంపిచేవాడు. ఇలా వచ్చిన చలాన్లను బసవరాజు ధరణీ/భూభారతీ వెబ్‌సైట్లో ఇన్‌స్పెక్ట్ " ఎడిట్ అప్లికేషన్ ఉపయోగించి చలాన్ల రుసుము తగ్గించేవాడు. అనంతరం అట్టి ఛలాన్‌ను మొబైల్ ద్వారా ఎడిట్ చేసి తిరిగి రైతులకు పంపేవాడు. ఇదే క్రమంలో నిందితులు మొబైల్ ఆప్లికేషన్‌ను ఉపయోగించి ప్రభుత్వానికి చెల్లించిన రుసుముకు సంబంధించి వెబ్‌సైట్లో జారీ అయిన రసీదులను చెల్లించాల్సిన దాని కంటే తక్కువగా మార్పు చేసేవారు. అనంతరం మార్పు చేసిన రుసుమును మాత్రమే ప్రభుత్వానికి చెల్లించి.. నకిలీ చలాన్లను స్థానిక యం.ఆర్.ఓ/ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో మధ్యవర్తుల ద్వారా సమర్పిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొదుతూ మోసాలకు పాల్పడేవారు. ఈ విధంగా ప్రధాన నిందితులు ఇద్దరు సులభంగా డబ్బు సంపాదించడానికి అలవాటు పడ్డారు. జనగామ, యాదాద్రి జిల్లాల్లో మీ సేవ, ఆన్లైన్ సర్వీసులు, మధ్యవర్తుల వద్ద నమోదు కావాల్సిన ధరణీ, భూ భారతి రిజిస్ట్రేషన్ పత్రాలను ప్రధాన నిందితులు తమ వద్దనే వెబ్‌సైట్లో నమోదు చేసేవారు. ఇందుగాను మిగితా వారికి 10 శాతం నుండి 30 శాతం వరకు కమీషన్ చెల్లించేవారు. ఈ కేసుకు సంబంధించి జనగామ, యాద్రాద్రి జిల్లాల్లో 1,080 పత్రాలకు సంబంధించిన లావాదేవీల్లో నిందితులు మోసాలకు పాల్పడ్డారు. అలాగే ఈ రెండు జిల్లాలో జరిగిన ఈ కుంభకోణానికి సంబంధించి 22 కేసులు నమోదయ్యాయి. జనగామ జిల్లాలో 7 కేసులు, యాదాద్రి జిల్లాలో 15 కేసులు రిజిష్టర్ అయ్యాయ'ని పోలీస్ కమిషనర్ వెల్లడించారు. ఈ ముఠాను పట్టుకోవడంలో కీలకమైన జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ పండరీ చేతన్. జనగామ ఇన్‌స్పెక్టర్ సత్యనారయణ రెడ్డి, రఘునాథ్ పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఇతర ఎస్.ఐలు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

## స్పీకర్‌పై సుప్రీం గరం గరం

-మొదటిపేజీ తరువాయి



అనర్హత పిటిషన్లను కొట్టివేస్తూ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నిర్ణయం తీసుకున్నారు. తాజాగా జనవరి 15న పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్యల ఫిరాయింపులపై పిటిషన్లను స్పీకర్ తిరస్కరించారు. వీరిపై పార్టీ మారినట్లు ఆధారాలు లేవని, ఈ ఇద్దరిని ఇంకా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే గుర్తిస్తున్నట్లు అసెంబ్లీ స్పీకర్ స్పష్టం చేశారు. ఇంతకుముందు మరో ఐదుగురిపై వచ్చిన పిటిషన్లను స్పీకర్ కొట్టిపారేశారు. తాము బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నానని.. తన వేతనం నుంచి ప్రతినెలా 5వేల రూపాయలు.. బీఆర్ఎస్ శాసనసభాపక్షం ఖర్చుల కోసం స్వీకరిస్తోందని స్పీకర్కి ఎమ్మెల్యేలు తెలిపారు. అంతేకాదు, తానెక్కడా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం నిబంధనలు ఉల్లంఘించలేదని స్పీకర్కి వివరణ ఇచ్చారు. గతేడాది నవంబర్ నెలలో ఈ కేసును విచారించింది సుప్రీంకోర్టు.. స్పీకర్ నిర్ణయం తీసుకోవడానికి నాలుగు వారాల గడువు కూడా ఇచ్చింది. అనర్హత పిటిషన్లపై ఈలోపే నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ని ఆదేశించింది సుప్రీం కోర్టు. నవంబర్ వాయిదా తర్వాత మళ్లీ ఇప్పుడు సుప్రీంలో విచారణకు వచ్చింది. అయితే ఇప్పటికే, ఏడుగురు ఎమ్మెల్యేలకు అసెంబ్లీ స్పీకర్ క్లీన్చిట్ ఇవ్వడం.. ముగ్గురు ఎమ్మెల్యేలపై ఇంకా నిర్ణయం తీసుకోకపోవడంపై సుప్రీంకోర్టు సీరియస్గా రియాక్ట్ అయ్యింది. స్పీకర్ కంటి ఆపరేషన్ చేయించుకున్నారని.. అలాగే సెక్రటరీ జనరల్ మారారని తెలిపారు. దీనివల్ల జాప్యం జరుగుతోందని.. మిగిలిన ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకునేందుకు మరికొంత సమయం ఇవ్వాలని కోరారు. దీనిపై సుప్రీం ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటికే చాలా సమయం ఇచ్చామని తెలిపింది. స్పీకర్‌కు చివరి అవకాశం ఇస్తున్నామని.. రెండు వారాల్లో మిగతా ఎమ్మెల్యేలపై కూడా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత వేటుపై తీసుకున్న చర్యలపై రెండు వారాల్లో అఫిడవిట్ ఇవ్వాలని సూచించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

# సంపాదకీయం

## ఇకనైనా బిసిల ప్రాతినిధ్యం పెరిగేనా?

పట్టణ రాజకీయాల్లో కీలక మలుపుగా నిలిచే మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ మరో నిర్ణాయక దశను దాటింది. ఓటరు జాబితా తుదిరూపు దాల్చిన తర్వాత తాజాగా మున్సిపల్ శాఖ రిజర్వేషన్లను పూర్తిగా ఖరారు చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా పట్టణ స్థానిక సంస్థలు ఎన్నికల వాతావరణంలోకి ప్రవేశించాయి. రాష్ట్రంలో ఉన్న 131 పట్టణ స్థానిక సంస్థలు? 10 మున్సిపల్ కార్పొరేషన్లు, 121 మున్సిపాలిటీలు?అన్నింటికీ మేయర్, చైర్పర్సన్, కార్పొరేటర్, కౌన్సిలర్ స్థాయిల్లో రిజర్వేషన్లు ఖరారయ్యాయి. ఈ నిర్ణయాలు కేవలం ఎన్నికల నిర్వహణకు సంబంధించిన పరిపాలనా ప్రక్రియగానే కాకుండా, రాబోయే రాజకీయ సమీకరణలకు దిశానిర్దేశం చేసే అంశంగా మారాయి. ముఖ్యంగా బీసీలకు 31 శాతం రిజర్వేషన్ అమలు, మహిళలకు పెద్ద ఎత్తున చైర్పర్సన్, మేయర్ స్థానాల కేటాయింపు, 'డెడికేటెడ్ కమిషన్' నివేదిక ఆధారంగా సంఖ్యల నిర్ణయం?ఈ మూడు అంశాలు ఈ ఎన్నికలను అత్యంత ప్రాధాన్యత కలిగినవిగా మార్చాయి. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో గత అనుభవాలను పరిశీలిస్తే, రిజర్వేషన్ల అంశమే అత్యంత వివాదాస్పదంగా మారిన సందర్భాలు అనేకం. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్లపై న్యాయస్థానాల జోక్యం కారణంగా గతంలో ఎన్నికలు వాయిదా పడిన పరిస్థితులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈసారి ప్రభుత్వం ప్రత్యేకంగా 'డెడికేటెడ్ కమిషన్'ను ఏర్పాటు చేసి, జనాభా గణాంకాలు, సామాజిక?ఆర్థిక పరిస్థితులు, పట్టణ ప్రాంతాల్లో వర్గాల ప్రాతినిధ్యం వంటి అంశాలను శాస్త్రీయంగా అధ్యయనం చేయించింది. ఆ నివేదిక ఆధారంగా బీసీలకు 31 శాతం రిజర్వేషన్ ఖరారు చేయడం ద్వారా ప్రభుత్వం ఒకవైపు సామాజిక న్యాయాన్ని ప్రతిపాదిస్తూనే, మరోవైపు న్యాయపరమైన అడ్డంకులకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నట్టు స్పష్టమవుతోంది. పట్టణ ప్రాంతాల్లో బీసీల జనాభా గణనీయంగా ఉన్నప్పటికీ, రాజకీయ ప్రాతినిధ్యం తక్కువగా ఉందన్న విమర్శలు చాలా కాలంగా ఉన్నాయి. ఈ నిర్ణయం ఆ అసమతుల్యతను సరిచేసే దిశగా కీలక అడుగుగా భావించబడుతోంది. మహిళలకు ఇచ్చిన ప్రాధాన్యత కూడా ఈ ఎన్నికల ప్రత్యేకతగా నిలుస్తోంది. మొత్తం మున్సిపాలిటీల్లో 60 చైర్పర్సన్ స్థానాలు, కార్పొరేషన్లలో 5 మేయర్ స్థానాలు మహిళలకు కేటాయించ బడటం పట్టణ పాలనలో మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేసే ప్రయత్నంగా చూడాలి. ఇప్పటికే గ్రామీణ స్థాయిలో పంచాయతీ రాజ్ వ్యవస్థలో మహిళా రిజర్వేషన్లు విస్తృత ప్రభావం చూపిన నేపథ్యం ఉంది. అదే తరహాలో పట్టణ ప్రాంతాల్లోనూ మహిళా ప్రాతినిధ్యం పెరగడం వల్ల పాలనలో కొత్త దృక్పథం, ప్రజా సంబంధాలపై ఎక్కువ శ్రద్ధ, సామాజిక సమస్యల పట్ల సున్నితత్వం పెరుగుతుందన్న అంచనాలు ఉన్నాయి. అయితే, మరోవైపు కుటుంబ రాజకీయాలు, ప్రత్యక్షంగా కాకుండా పరోక్షంగా అధికారాన్ని వినియోగించే పరిస్థితులు కొనసాగు తాయన్న విమర్శలూ వినిపిస్తున్నాయి. అయినప్పటికీ, దీర్ఘకాలికంగా చూస్తే మహిళల రాజకీయ భాగస్వామ్యం పెరగడం ప్రజాస్వామ్యానికి మేలు చేస్తుందన్న వాదనకు ఈ నిర్ణయాలు బలాన్ని చేకూరుస్తున్నాయి. జీహెచ్ఎంసీ సహా అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు రిజర్వేషన్లు ఫైనల్ కావడం వల్ల ఇప్పుడు రాజకీయ దృష్టి పూర్తిగా అభ్యర్థుల ఎంపిక, ప్రచార వ్యూహాలపైకి మళ్లింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడూ రాష్ట్ర రాజకీయాలకు దిక్సూచిగా భావించ బడతాయి. హైదరాబాద్ నగరం రాష్ట్ర ఆర్థిక, రాజకీయ, సామాజిక కేంద్రంగా ఉండటం వల్ల ఇక్కడి ఫలితాలు మిగతా ప్రాంతాలపై ప్రభావం చూపుతాయి. గత ఎన్నికల్లో జీహెచ్ఎంసీ ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. ఈసారి కూడా అదే స్థాయిలో ఆసక్తి నెలకొంది. గ్రేటర్ వరంగల్, ఖమ్మం, సిద్దిపేట వంటి కార్పొరేషన్లలోనూ పట్టణ మధ్యతరగతి, ఉద్యోగ వర్గాలు, యువత ఓటింగ్ తీరు కీలకంగా మారనుంది. ప్రభుత్వం ఆరు గెజిట్ నోటిఫికేషన్లు విడుదల చేసి రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడం ద్వారా ఎన్నికల నిర్వహణపై తన సంకల్పాన్ని స్పష్టంగా చాటింది. వార్డుల వారీగా రిజర్వేషన్ల వివరాలు కలెక్టర్లకు, మున్సిపల్ అధికారులకు పంపించడంతో క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు వేగవంత మయ్యాయి. కేబినెట్ భేటీ అనంతరం ఎవరికీ ఏ స్థానం అన్న స్పష్టత రావడంతో ఆశావహుల్లో కదలిక మొదలైంది. ఒకే పార్టీ టికెట్ కోసం పలువురు పోటీ పడుతున్న పరిస్థితి అనేక చోట్ల కనిపిస్తోంది. ముఖ్యంగా బీసీ, మహిళా రిజర్వేషన్ వచ్చిన స్థానాల్లో పోటీ తీవ్రంగా మారే సూచనలు ఉన్నాయి. ఇది పార్టీలకు అంతర్గత అసంతృప్తులను ఎదుర్కొనే పరిస్థితిని కూడా తెచ్చిపెట్టవచ్చు. ప్రభుత్వ వ్యూహాన్ని గమనిస్తే, ఈ ఎన్నికలను ఒక రకంగా ప్రజాభిప్రాయ సేకరణగా మలచు కోవాలన్న ఆలోచన స్పష్టంగా కనిపిస్తోంది. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణ, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలను ప్రధానంగా ప్రచారంలోకి తెచ్చే ప్రయత్నం జరుగుతోంది. బీసీ రిజర్వేషన్ ద్వారా సామాజిక న్యాయాన్ని, మహిళా రిజర్వేషన్ల ద్వారా ప్రగతిశీల పాలనను ప్రతిబింబించేలా ప్రభుత్వం తన వాదనను నిర్మిస్తోంది. పట్టణ ప్రాంతాల్లో అమలు చేసిన అభివృద్ధి పనులు, రహదారులు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, పారిశుధ్య కార్యక్రమాలు ఓటర్లను ఎంతవరకు ఆకర్షిస్తాయన్నది ఫలితాల్లో తేలనుంది. మరోవైపు ప్రతిపక్షాలు ఈ ఎన్నికలను ప్రభుత్వంపై అసంతృప్తిని వ్యక్తం చేసే అవకాశంగా చూస్తున్నాయి. పట్టణాల్లో పెరిగిన జీవన వ్యయం, ఇంధన ధరలు, ఆస్తి పన్నులు, ట్రాఫిక్ సమస్యలు, నిరుద్యోగం వంటి అంశాలను ప్రతిపక్షాలు ప్రధాన అస్త్రాలుగా చేసుకోవాలని భావిస్తున్నాయి. రిజర్వేషన్ల ప్రక్రియలో కొన్ని చోట్ల అసమతుల్యత ఉందన్న ఆరోపణలు, వార్డు పునర్విభజనలో రాజకీయ లాభనష్టాల కోణం ఉందన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి ఓటర్లు అభివృద్ధి, పారదర్శకత, స్థానిక సమస్యల పరిష్కారాన్ని ప్రాధాన్యంగా చూస్తారని ప్రతిపక్షాలు అంచనా వేస్తున్నాయి. గణాంకాల పరంగా చూస్తే, 121 మున్సిపాలిటీల్లో బీసీలకు 31 శాతం రిజర్వేషన్ అమలవడం వల్ల వేలాది మంది కొత్త నాయకులు రాజకీయ రంగ ప్రవేశం చేసే అవకాశం ఏర్పడింది. ఎస్సీ, ఎస్టీ, మహిళా రిజర్వేషన్లతో కలిపి మొత్తం పట్టణ స్థానిక సంస్థల పాలనలో విస్తృత సామాజిక ప్రాతినిధ్యం కనిపించనుంది. ఇది స్థానిక సమస్యల పరిష్కారంలో విభిన్న వర్గాల స్వరాలు వినిపించే అవకాశాన్ని పెంచుతుంది. అయితే, అదే సమయంలో అనుభవం లేని నాయకత్వం వల్ల పరిపాలనా సామర్థ్యం తగ్గుతుందన్న ఆందోళనలూ వ్యక్తమవుతున్నాయి. దీనికి సమాధానం ఎన్నికల అనంతరం పాలనలోనే తేలనుంది. వచ్చే నెల రెండో వారంలోపే ఎన్నికలు పూర్తి చేయాలన్న లక్ష్యంతో షెడ్యూల్ ఖరారు కావడంతో ప్రచారం మరింత ఉధృతం కానుంది. తక్కువ సమయంలో ఓటర్లను చేరుకోవడానికి పార్టీలన్నీ సామాజిక మాధ్యమాలు, డిజిటల్ ప్రచారం, వార్డు స్థాయి సమావేశాలపై ఎక్కువగా ఆధారపడ నున్నాయి. యువత ఓటింగ్ శాతం పెరిగే అవకాశముండటంతో వారి సమస్యలు, ఆశలు కూడా ప్రచారంలో ప్రధాన అంశాలుగా మారతాయి. పట్టణ ఓటర్లు కేవలం పార్టీ అనుబంధంతో కాకుండా, అభ్యర్థి వ్యక్తిత్వం, స్థానిక సమస్యలపై అవగాహన, అందుబాటులో ఉండే స్వభావం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకునే పరిస్థితి పెరుగుతోంది. మొత్తంగా మున్సిపల్ ఎన్నికల్లో రిజర్వేషన్ల ఖరారు రాష్ట్ర రాజకీయాల్లో ఒక కీలక మైలురాయిగా నిలిచింది. ఇది సామాజిక న్యాయం, మహిళా సాధికారత, పట్టణ పాలనలో సమగ్రత అనే మూడు మూల స్తంభాలపై ఆధారపడి ముందుకు సాగుతున్న ప్రక్రియగా చూడాలి. ఈ ఎన్నికల ఫలితాలు కేవలం మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పాలనకే పరిమితం కాకుండా, రాబోయే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలపై కూడా ప్రభావం చూపే సూచనలు ఉన్నాయి. పట్టణ ఓటర్లు ఇచ్చే తీర్పు రాష్ట్ర రాజకీయ దిశను ఎంతవరకు మార్చగలదన్నది త్వరలో తేలనుంది. ప్రజాస్వామ్యంలో స్థానిక సంస్థలే పునాది అన్న భావనను మరోసారి గుర్తుచేస్తూ, ఈ మున్సిపల్ ఎన్నికలు ఒక కీలక అధ్యాయంగా చరిత్రలో నమోదు కానున్నాయి.

# జీహెచ్ఎంసీ పునర్విభజన: భిన్నవాదాలు




హైదరాబాద్ నగరం భారతదేశ పట్టణ వికాస చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. రాజ్యాంగానంతర కాలంలో ఒక ప్రాంతీయ రాజధానిగా ప్రారంభమైన ఈ నగరం, కాలక్రమేణా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన మెట్రోపాలిటన్ నగరంగా రూపాంతరం చెందింది. జనాభా విస్తరణ, వలసల పెరుగుదల, సమాచార సాంకేతిక రంగ విప్లవం, రియల్ ఎస్టేట్ అభివృద్ధి వంటి అంశాలు హైదరాబాద్ రూపురేఖలను పూర్తిగా మార్చేశాయి. ఈ విస్తరణతో పాటు నగర పాలన ఎదుర్కొంటున్న సవాళ్లు కూడా తీవ్రమయ్యాయి. ఈ నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పునర్విభజన లేదా డీలిమిటేషన్ అంశం కేవలం పరిపాలనా చర్యగా కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థ నాణ్యతను నిర్ణయించే కీలక అంశంగా మారింది. హైదరాబాద్ మున్సిపల్ పాలన చరిత్రను పరిశీలిస్తే, 1955లో మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్‌గా ఏర్పడినప్పటి నుంచి నగరం అనేక దశల్లో విస్తరించింది. అప్పట్లో నగర విస్తీర్ణం సుమారు 175 చదరపు కిలోమీటర్లు కాగా, జనాభా 12 నుంచి 15 లక్షల మధ్యే ఉండేది. పరిమిత పరిధిలో పరిపాలన సాగిన ఆ దశలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు నగర సమస్యలపై పట్టు ఉండేది. కానీ 1990ల తరువాత హైదరాబాద్ ఐటీ హబ్‌గా ఎదగడం ప్రారంభమైనప్పటి నుంచి నగర ముఖచిత్రం వేగంగా మారింది. హైటెక్ సిటీ, గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్ వంటి ప్రాంతాలు ప్రపంచ స్థాయి కార్పొరేట్ కేంద్రాలుగా అభివృద్ధి చెందాయి. ఈ వేగవంతమైన విస్తరణకు పరిపాలనా రూపం కల్పించాల్సిన అవసరంతో 2007లో అప్పటి ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను చుట్టుపక్కల ఉన్న 12 మున్సిపాలిటీలు, 8 గ్రామ పంచాయతీలతో విలీనం చేసి గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పాటు చేసింది. ఈ విలీనంతో నగర విస్తీర్ణం సుమారు 650 చదరపు కిలోమీటర్లకు పెరిగింది. అప్పటి అంచనాల ప్రకారం జనాభా 75 లక్షలకు పైగా చేరింది. పట్టణ ప్రణాళికను సమగ్రంగా అమలు చేయడం, మౌలిక వసతుల అభివృద్ధిని ఒకే పాలనా పరిధిలో సమన్వయం చేయడం ఈ విలీనానికి ప్రధాన ఉద్దేశంగా ప్రకటించారు. అయితే, విస్తీర్ణం పెరిగిన కొద్దీ పరిపాలనా అసమానతలు కూడా స్పష్టమయ్యాయి. కొన్ని ప్రాంతాలు అత్యంత వేగంగా అభివృద్ధి చెందగా, మరికొన్ని ప్రాంతాలు మౌలిక వసతుల కొరతతోనే కొనసాగాయి. ఈ నేపథ్యంలో 2016లో జీహెచ్ఎంసీలో మరోసారి డీలిమిటేషన్ చేపట్టి, అప్పటివరకు ఉన్న 72 డివిజన్లను 150 వార్డులుగా విభజించారు. ఒక్కో వార్డుకు సగటున 40 నుంచి 50 వేల జనాభా ఉండేలా ప్రణాళిక రూపొందించారు. ఆ సమయంలో ఈ నిర్ణయం పరిపాలనా సమర్థతకు దోహదపడుతుందని భావించారు. కానీ గణాంకాలు చెబుతున్న వాస్తవం మరోలా ఉంది. 2011 జనగణన ప్రకారం గ్రేటర్ హైదరాబాద్ జనాభా సుమారు 77 లక్షలు. అయితే పట్టణాభివృద్ధి శాఖ, నగర ప్రణాళిక సంస్థల తాజా అంచనాల ప్రకారం 2024?25 నాటికి ఈ సంఖ్య కోటిన్నరకు చేరింది. కొన్ని అంచనాల ప్రకారం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రోజుకు సగటున 800 నుంచి 1000 మంది వలస దారులు స్థిరపడు తున్నారు. ఐటీ, నిర్మాణ రంగాల్లో ఉద్యోగావకాశాలే ఇందుకు ప్రధాన కారణం. ఈ వలసల ప్రభావంతో కొన్ని వార్డుల్లో జనాభా లక్ష నుంచి లక్షన్నర దాటింది. జనసాంద్రత చదరపు కిలోమీటరుకు 30 వేల నుంచి 35 వేల వరకు ఉన్న ప్రాంతాలు కూడా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో 2016 డీలిమిటేషన్ లక్ష్యాలు చాలావరకు నిర్వీర్య మయ్యాయి. ఒక్కో కార్పొరేటర్ పరిధిలో జనాభా విపరీతంగా పెరగడంతో ప్రజా సమస్యలపై సమర్థవంతమైన పర్యవేక్షణ కష్టమైంది. పారిశుధ్యం, డ్రైనేజీ, తాగునీరు, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక అంశాలపై ఫిర్యాదులు పెరిగినా, వాటిని సమయానికి పరిష్కరించే సామర్థ్యం పరిమితమైంది. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధి ప్రజలకు అందుబాటులో ఉండాలన్న మౌలిక సూత్రమే ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలోనే జీహెచ్ఎంసీ పునర్విభజన లేదా తాజా డీలిమిటేషన్ అవసరం తెరపైకి వచ్చింది. డీలిమిటేషన్ అంటే కేవలం వార్డుల సంఖ్య పెంచడం కాదు. జనాభా సమతుల్యత, భౌగోళిక సౌలభ్యం, సామాజిక అనుసంధానం, రహదారి నెట్‌వర్క్, సహజ హద్దులు వంటి అంశాల ఆధారంగా పరిపాలనా సరిహద్దులను పునః రూపకల్పన చేయడం. దీని ప్రధాన ఉద్దేశం ప్రజలకు పాలనను మరింత దగ్గర చేయడం. డీలిమిటేషన్ ప్రయోజనాలు అనేకం. చిన్న వార్డులు ఏర్పడితే ప్రజా ప్రతినిధికి తన పరిధిలోని సమస్యలపై స్పష్టమైన అవగాహన ఉంటుంది. ప్రజలు తమ సమస్యలను నేరుగా చెప్పగలుగుతారు. అధికార యంత్రాంగానికి కూడా పనిభారం సమంగా పంచ బడుతుంది. వార్డు స్థాయి కమిటీలు సమర్థంగా పనిచేసే అవకాశం ఉంటుంది. బడ్జెట్ కేటాయిం పులు కూడా అవసరాల ఆధారంగా సముచితంగా జరిగే వీలుంటుంది. ముఖ్యంగా పట్టణ పేదలు నివసించే ప్రాంతాల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టే అవకాశం పెరుగుతుంది. అయితే డీలిమిటేషన్‌కు లోపాలు కూడా ఉన్నాయి. హద్దుల పునర్విభజన రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా జరిగితే ప్రజాస్వామ్య స్ఫూర్తి దెబ్బతింటుంది. కొన్ని కాలనీలు సామాజికంగా ఒకటిగా ఉన్నప్పటికీ వేర్వేరు వార్డుల్లోకి చీలిపోవడం వల్ల సమస్యలు తలెత్తుతాయి. ప్రజలకు తమ కార్పొరేటర్ ఎవరో తెలియని పరిస్థితి కూడా ఏర్పడుతుంది. అదనంగా, కొత్త వార్డుల ఏర్పాటుతో పరిపాలనా వ్యయాలు పెరుగుతాయి. సిబ్బంది నియామకాలు, కార్యాలయాలు, మౌలిక వసతుల ఏర్పాటు కోసం అదనపు ఖర్చు అవసరం అవుతుంది. ఈ అంశంపై రాజకీయ పార్టీల అభిప్రాయాలు భిన్నంగా ఉన్నాయి. అధికార పార్టీల నేతలు డీలిమిటేషన్‌ను పరిపాలనా అవసరంగా చిత్రీకరిస్తూ, నగర అభివృద్ధికి ఇది తప్పనిసరి అంటున్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పరిపాలనా యూనిట్లు మారాల్సిందేనని వారు వాదిస్తున్నారు. మరోవైపు ప్రతిపక్ష పార్టీలు డీలిమిటేషన్ వెనుక రాజకీయ లెక్కలున్నాయంటూ ఆరోపిస్తున్నాయి. వార్డుల హద్దుల మార్పుతో ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయాలన్న ప్రయత్నమే దీనికి కారణమని వారు విమర్శిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో తమ బలాన్ని తగ్గించేలా హద్దులు మార్చుతున్నారన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. నగరానికి చెందిన కొంతమంది సీనియర్ రాజకీయ నేతలు మాత్రం డీలిమిటేషన్ అవసరమేనని అంగీకరిస్తూనే, దాన్ని పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని సూచిస్తున్నారు. జనాభా గణాంకాలు, భౌగోళిక అంశాలు, ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా జరిగే పునర్విభజన నగర పాలనను మరింత గందరగోళానికి గురి చేస్తుందని వారు హెచ్చరిస్తున్నారు. ప్రజలతో సంప్రదింపులు, అభ్యంతరాల స్వీకరణ, నిపుణుల సూచనలు వంటి ప్రక్రియలు లేకుండా డీలిమిటేషన్ చేస్తే న్యాయపరమైన వివాదాలు తప్పవని అభిప్రాయ పడుతున్నారు. జీహెచ్ఎంసీ పునర్విభజన అంశాన్ని విస్తృతంగా పరిశీలిస్తే, ఇది కేవలం స్థానిక సంస్థల ఎన్నికల వరకే పరిమితం కాదని స్పష్టమవుతుంది. నగర ప్రణాళిక, మౌలిక వసతుల అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య బలోపేతం వంటి అంశాలతో ఇది ముడిపడి ఉంది. ప్రపంచంలోని ఇతర మెట్రో నగరాల అనుభవాలు చూస్తే, పరిపాలనా యూనిట్లను కాలానుగుణంగా సవరించుకుంటూ వెళ్లిన నగరాలే స్థిరమైన అభివృద్ధిని సాధించాయి. హైదరాబాద్ లాంటి వేగంగా విస్తరిస్తున్న నగరానికి డీలిమిటేషన్ ఒక అవసరం. కానీ అది ప్రజా హితం కేంద్రంగా, పారదర్శకంగా, శాస్త్రీయంగా జరగాలి. కేవలం సంఖ్యల మార్పుతో కాకుండా, డిజిటల్ గవర్నెన్స్, జియో-మ్యాపింగ్ ఆధారిత సేవలు, ప్రజల భాగస్వామ్యం వంటి సంస్కరణలతో అనుసంధానించి నప్పుడే పునర్విభజనకు అర్థం ఉంటుంది. లేకపోతే, హద్దులు మారినా సమస్యలు అదే స్థాయిలో కొనసాగుతాయి. మొత్తంగా చెప్పాలంటే, జీహెచ్ఎంసీ పునర్విభజన హైదరాబాద్ నగర భవిష్యత్తును నిర్దేశించే కీలక మలుపు. ఇది పరిపాలనా సమర్థతకు దోహద పడాలంటే రాజకీయ ప్రయోజనాలకు అతీతంగా, ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా అమలు కావాలి. పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న నగరానికి తగిన పరిపాలనా రూపాన్ని ఇవ్వడమే ఈ ప్రక్రియ యొక్క నిజమైన లక్ష్యంగా ఉండాలి. అప్పుడు మాత్రమే జీహెచ్ఎంసీ డీలిమిటేషన్ నగరాభివృద్ధికి బలమైన పునాది అవుతుంది.

# మేటి నటి శాంతకుమారి

తెలుగు చిత్ర పరిశ్రమ ఆప్యాయంగా 'అమ్మ' అని పిలుచుకునే నటి శాంతకుమారి అత్యంత పాత తరానికి, తొలి టాకీ చిత్రాల కాలానికి చెందిన సినీ నటి. తెలుగు సినిమా పరిశ్రమలో అలనాటి మేటి కథా నాయకులైన నందమూరి తారక రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఎం.జి. రామ చంద్రన్, శివాజీ గణేశన్ లతో పలు చిత్రాలలో నటించారు. 250 చిత్రాలలో విభిన్న పాత్రలు పోషించారు. తాను హీరోయిన్‌గా ప్రధాన పాత్రల్లో నటించిన సినిమాలనే మళ్లీ తీసినపుడు తల్లి పాత్రల్లో నటించిన అరుదైన రికార్డు శాంతకుమారి సొంతం. ఎన్టీ రామారావు నిర్మించి, దర్శకత్వం వహించిన తల్లా పెళ్ళామా చిత్రంలో ఆమె అమ్మమ్మ పాత్ర పోషించారు. ఆమె పేరొందిన దర్శకుడు పి.పుల్లయ్య సతీమణి. 1936లో 'శశిరేఖా పరిణయం' సినిమాతో నటజీవితం ప్రారంభించి వందకు పైగా సినిమాల్లో నటించారు. శాంతకుమారి అసలు పేరు వెల్లాల సుబ్బమ్మ. సుబ్బమ్మ వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరు లో మే 17, 1920 సంవత్సరంలో జన్మించారు. తండ్రి వెల్లాల శ్రీనివాసరావుకు కళలు అంటే ఎంతో ఇష్టం. అందుకనే కూతురైన సుబ్బమ్మను మద్రాసులో ఉన్న ప్రొ.పి. సాంబమూర్తి వద్దకు కర్ణాటక సంగీతం, వయొలిన్ నేర్చు కోవటానికి దరఖాస్తు చేయించారు. డి.కె.పట్టమ్మాళ్... సుబ్బమ్మకు సహాధ్యాయిని. పదమూడేళ్ళ వయసులోనే సుబ్బమ్మ కర్ణాటక సంగీతంలో ఉత్తీర్ణురాలయ్యింది. పదిహేనేళ్ల వయసులో వయొలిన్ లో ఉత్తీర్ణురాలైనారు. తరువాత గురువుతో కలసి దక్షిణ భారతదేశం అంతా ఎన్నో కచేరీలు చేశారు. పదహారేళ్ళ వయసులోనే విద్యోదయా స్కూలులో పిల్లలకు సంగీతం నేర్పించే వారు. పదహారేళ్ళ వయసులో ఆలిండియా రేడియో కళాకారిణి. ఆకాశవాణి కోసం సంగీత దర్శకుడు సాలూరు రాజేశ్వర రావుతో కలిసి పాడారు. సుబ్బమ్మ కచేరి చూసిన దర్శక - నిర్మాత పి.వి.దాసు (పినపాల వెంకట దాసు) మాయా బజార్/శశిరేఖ పరిణయం (1936) సినిమాలో శశిరేఖ పాత్రను ఇచ్చారు. కానీ సుబ్బమ్మ సినిమాలలో నటించటానికి ఆమె బామ్మ నిరాకరించడంతో, పి.వి.దాసు, అయన మేకప్ మన్ మంగయ్య ఒప్పించడానికి ఎంతో ప్రయత్నించారు. సుబ్బమ్మను శశిరేఖ వేషంలో చూసిన ఆమె బామ్మ చివరకు ఆమె సినిమాలో నటించడానికి ఒప్పుకొన్నారు. దాసు, సుబ్బమ్మ కొంచెం పాతగా ఉందని పేరును శాంతకుమారిగా మార్చారు. శాంతకుమారిగా మారిన నట - గాయక సంచలనం తరువాత సినిమా సారంగధర (1937)లో చిత్రాంగి అనే దుష్టపాత్రను ఎంతో ఉత్సాహ భరితంగా పోషించారు. చిత్ర దర్శకుడైన పి.పుల్లయ్యను ఇష్టపడి పెళ్ళి చేసుకొన్నారు. పెళ్ళి చేసుకొన్న తరువాతకూడ ఆమె నట జీవితం సాఫీగా కొన సాగింది. శాంతకుమారి పి.పుల్లయ్య దంపతులకు రాధ, పద్మ అనే ఇద్దరు కుమార్తెలు కలిగారు. పుల్లయ్య, శాంతకుమారి 1979 లో ముత్తైదువా అనే ఏకైక చిత్రంలో భార్య మరియు భర్తగా నటించారు. శాంత కుమారి సినిమా జీవితం ప్రారంభ దశలో అన్నీ పురాణాలు ఇతివృత్తంగా ఉన్న సినిమాలలోనే నటించారు. యశోదగా కూడా నటించిన ఆమె కృష్ణుని ముద్దుచేస్తూ "చిరు చిరు నగవులు చిందే తండ్రి" అనే మధురమైన పాటను అద్భుతంగా పాడారు. శాంతకుమారికి మెదటి సాంఘిక చిత్రం ధర్మపత్ని. ఈ చిత్రంలో భానుమతి, శాంత కుమారి, రాళ్ల బండి కుటుంబరావు, పెద్దాపురం రాజు, బేబీ లక్ష్మి, ఆరణి సత్యనారాయణ మొదలైన వారు నటించారు. హను మంత రావు అనే నటుడు హీరో పాత్ర ధారి. అందులో అక్కినేని నాగేశ్వరరావు పలువురు విద్యార్థులతో కలిసి, విద్యార్థిగా నటించారు. అక్కినేనికి శాంతకుమారికీ మధ్య ఎంతో ఆత్మీయమైన అనుబంధం ఉండేది. అక్కినేనిని ఆమె అప్యాయంగా చిన్న తమ్ముడిని పిలచినట్లు "అబ్బి" అనే వారు. మాయలోకం సినిమాలో అక్కినేనికి ప్రక్క కథానాయికగా నటించిన శాంతకుమారి, జయభేరి సినిమాలో వదినగా నటించారు, అర్ధాంగి సినిమాలోనైతే సవతి తల్లిగా నటించారు. ఎన్.టీ.ఆర్ కు కూడా తల్లా పెళ్ళామా సినిమాలో బామ్మగా నటించారు. తెలుగు సినీ పరిశ్రమలో అగ్రతారలైన ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, తమిళ సినీ ప్రముఖులు శివాజీ గణేశన్, జెమినీ గణేశన్ తదితరులకు చాలా చిత్రాల్లో శాంతకుమారి తల్లిగా నటించారు. పద్మశ్రీ పిక్చర్స్, రాగిణి పిక్చర్స్ పేరుతో సొంతంగా ఇరవైకి పైగా సినిమాలను నిర్మించారు. తాను హీరోయిన్‌గా ప్రధాన పాత్రల్లో నటించిన సినిమాలనే మళ్లీ తీసినపుడు తల్లి పాత్రల్లో నటించిన అరుదైన రికార్డు శాంతకుమారి సొంతం. తమ కుమార్తె పద్మ పేరు మీద పద్మశ్రీ పిక్చర్స్ పేరును వారి కొన్ని సినిమాలకు ఉపయోగించారు. జయభేరి (1959), శ్రీ వెంకటేశ్వర మహాత్యం (1960), మరియు ప్రేమించి చుడు (1965) వంటి చిత్రాలతో విజయం సాధించారు. శంకరు (1950), అర్ధంగి (1955), శ్రీ వెంకటేశ్వర మహాత్యం (1960), శాంతి నివాసం (1960), రాముడు భీముడు (1964) సహా తన భర్త నిర్మించిన చాలా సినిమాల్లో సంతకుమారి నటించారు. పద్మశ్రీ మరియు రాగిణి బ్యానర్‌లలో వారు 22 సినిమాలు చేశారు. ఆమె సుమారు 250 చిత్రాలలో నటించారు. కృష్ణ ప్రేమ, రేచుక్క, అర్ధంగి 'జయభేరి, ప్రేమ్‌నగర్' ఆమెకు పేరు తెచ్చిన సినిమాలు. సినిమాలలో నటించడం మానేసిన తరువాత ఆమె మంగళంపల్లి బాలమురళీకృష్ణ పాడే పాటలను వ్రాసి, స్వరపరిచే వారు. మాయాబజార్ లేదా శశిరేఖా పరిణయం (1936), సారంగధర (1937), రుక్మిణీ కల్యాణం (1937), భక్తజయదేవ (1938), శ్రీ వేంకటేశ్వర మహత్యం (1939), ధర్మపత్ని (1941), పార్వతీ కల్యాణం (1941), కృష్ణప్రేమ (1943) (రాధ పాత్ర), మాయా లోకం (1945), గుణసుందరి కథ (1949) (గుణసుందరి దేవి దుష్ట బుద్ధిగల అక్కగా), షావుకారు (1950), ధర్మదేవత (1952) (కాత్యాయిని పాత్ర), అర్ధాంగి (1955), సారంగధర (1957), జయభేరి (1959) (అన్నపూర్ణ పాత్ర), శ్రీ వెంకటేశ్వర మహత్యం (1960) (వకుళ పాత్ర), సిరి సంపదలు (1962), ప్రేమించి చూడు (1965), ప్రాణమిత్రులు (1967), బంగారు పిచ్చుక (1968), అక్కాచెల్లెలు (1970) (జడ్జి రామచంద్రరావు తల్లి), ప్రేమనగర్ (1971), కొడుకు కోడలు (1972), సోగ్గాడు (1975), అందరూ బాగుండాలి (1976) తదితర చిత్రాలలో నటించారు. 1999వ సంవత్సరానికి గాను ఆమె 'రఘుపతి వెంకయ్య అవార్డు'ను అందుకున్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా సినీ కళాకారులకు ఇచ్చే 'కళా నీరాజన' పురస్కారాన్ని కూడా ఆమె పొందారు. తెలుగు వెండి తెర బామ్మ 86 సంవత్సరాల వయస్సులో, సుదీర్ఘ అనారోగ్యంతో జనవరి 17, 2006 న స్వగృహంలో మృతి చెందారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మీసాల మైసమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయాన్ని మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి 3000 సహాయము అందజేశారు మరియు తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలంగౌడ్ 2000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని కలిపి మొత్తం 5000 రూపాయలు అందజేయడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తిరుమణి నిర్మల శ్రీశైలంగౌడ్, గ్రామ సర్పంచ్ మల్లేష్ మోహన్ రెడ్డి, యాదయ్య, శేఖర్, తిరుపతయ్య,మీసాల మధు పబ్బతి మల్లేష్, రమేష్,సుధాకర్,యాదయ్య, మైసయ్య వంశీ,



మల్లేష్, మహేష్, లక్ష్మయ్య, నరసింహ, మహేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కల్లు బుంగలను పగలగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** కమాన్‌పూర్ మండలంలోని గుండారం శివారులోని బండల వాగు సమీపంలోని గీత కార్మికులకు చెందిన ఈత చెట్లుకు కట్టిన కల్లు బుంగలను ఇనుప రాడు తో రంధ్రాలు చేసి ధ్వంసం చేశారని గీతా కార్మికులు తెలిపారు. శుక్రవారం ఉదయం గీతా కార్మికులు కల్లు తీయడానికి ఈత వనంలోకి వెళ్లి చూడగా ఈత చెట్లకు కట్టిన బుంగలు రంధ్రాలతో పాటు కుండలు పగిలిపోయి ఉన్నాయి. గుండారం గీతా కార్మిక సోసైటిలో గ్రామానికి చెందిన సుమారు 30 మంది గీతా కార్మికలు ఈత వనాలతో ఉపాధి పొందుతున్నామని గ్రామానికి చెందిన కనుకయ్య అనే వ్యక్తి కల్లు బంగలను ధ్వంసం చేశాడని గీతా కార్మికులు అరోపించారు. కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్, మంథని ఎక్సైజ్ కార్యాలయం లో ఫిర్యాదు చేసినట్లు గీతా కార్మికలు తెలిపారు.

## సీనియర్ అడ్వకేట్ రంగనాథ్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన గుజ్జుల మహేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** సంక్రాతి పండుగ సందర్బంగా తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సార్ సోదరులు రంగనాథ్ రెడ్డి సీనియర్ హైకోర్ట్ అడ్వకేట్ సార్ నీ హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్,

## ఎనుముల కృష్ణారెడ్డి కి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన గుజ్జుల మహేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తి మండలంలోని కొండారెడ్డి పల్లి గ్రామంలో సంక్రాతి పండుగ పురస్కరించు కొని తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల కృష్ణారెడ్డి ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన తలకొండ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్, రేవంత్ రెడ్డి మిత్ర మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు ఆసిప్ అలీ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి,తది తరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సభ్యులు జిల్లెల్ల రాములు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి గుమ్మకొండ జంగయ్య ఆకస్మాతుగా మరణించడం జరిగింది. మృతి విషయం తెలుసుకున్న జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని భార్య కృష్ణమ్మ కు 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొమ్మగోని రాజేశ్వరి రవి గౌడ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముచర్ల శ్రీకాంత్ రెడ్డి, ఉప సర్పంచ్ ఎముక రవి, వార్డు సభ్యులు గుమ్మకొండ నాగమణి మహేంద్రం, డొక్కా చెన్నమ్మ జంగయ్య, హనుమాన్ దేవాలయ వైస్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి,,మాజీ కొ ఆప్షన్ మెంబర్ గుమ్మకొండ బాల్ జంగయ్య,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎముక శ్రీహరి, నాయకులు గుమ్మకొండ భీమా భూపాల్, ముక్తాల బాల్ జంగయ, పెరుమాళ్ళ శ్రీశైలం, డొక్కు బాల్ రాజ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ ప్రదానం





నోబెల్ హై స్కూల్ కరస్పాండెంట్ మోహన రాజా.

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి**పెద్దకలువల నోబెల్ హై స్కూల్ కరస్పాండెంట్ ఎర్రోజు మోహన్ రాజాకి గ్లోకల్ యూనివర్సిటీ (న్యూఢిల్లీ) డాక్టరేట్ ప్రదానం చేసి ఘనంగా సత్కరించింది. బోటనీ విభాగంలో గత ఐదు సంవత్సరాలుగా మంచినీటి కుంటలు పై విస్తృత పరిశోధన నిర్వహించిన మోహన్ రాజా ఈ అంశంపై అనేక పరిశోధనా పత్రాలను జాతీయ అంతర్జాతీయ సదస్సులలో సమర్పించారు. చేసిన పరిశోధనకు గాను గ్లోకల్ యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ డిగ్రీని ప్రదానం చేసింది. అంతేకాకుండా కాకతీయ యూనివర్సిటీ, వరంగల్ నుండి 2019లో ఎం.ఫిల్ పూర్తి చేసి, ప్రొఫెసర్ కృష్ణారెడ్డి పర్యవేక్షణలో పీహెచ్.డి పూర్తి చేసిన సందర్భంగా కుటుంబ సభ్యులు, మిత్రులు నోబెల్ హై స్కూల్ సిబ్బంది ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.

# కీర్తిశేషులు కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి సేవలు మరువలేనివి

## సమాధి వద్ద నివాళులర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్డులోని స్ఫూర్తి స్థల్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను ఊపిరి ఉన్నంత వరకు ప్రజల కోసం, రాష్ట్రం అభివృద్ధి కోసం పాటు పడ్డాడని, ఆయన వస్తున్నాడంటేనే పార్లమెంట్, శాసన సభ దద్దరిల్లేదని గుర్తు చేయమన్నారు. ఈ కార్యక్రమంలో, మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్, పిసిసి సభ్యుడు సూదిని రాంరెడ్డి,తలకొండపల్లి మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తది తరులు పాల్గొన్నారు.

# సూదిని జైపాల్ రెడ్డి సేవలు మరువలేనివి

స్థూపానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**కల్వకుర్తి కీర్తిశేషులు కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి 84వ జయంతి సందర్భంగా కల్వకుర్తి మండలం లోని కొట్ర గేట్ సమీపంలో స్వర్గీయ స్వర్గీయ జైపాల్ రెడ్డి తుఫాన్ కి జైపాల్ రెడ్డి స్థూపానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రిగా దేశానికి గొప్ప సేవ చేసిన మహా నాయకుడు జైపాల్ రెడ్డి అని మా ప్రాంతా అభివృద్ధికి కూడా ఎంతో అభివృద్ధి విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తి జైపాల్ రెడ్డి అన్నారు. ఆయన స్మృతులు ఎప్పుడూ మా మధ్య ఉంటాయని పేర్కొన్నారు. సెంట్రల్ క్యాబినెట్ మంత్రిగా క్రియాశీలకంగా వ్యవహరించారన్నారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. కుల, మత, ప్రాంత బేధం చూడకుండా ప్రజా సేవ చేసిన గొప్ప నాయకుడు



జైపాల్ రెడ్డి అని కీర్తించారు. కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి , యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లయ్య ,కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**సంక్రాంతి పర్వదినం సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వెల్దండ మండల కేంద్రంలోని రిటైర్డ్ ఉపాధ్యాయులు ఏన్నం కృష్ణారెడ్డి నివాసానికి విచ్చేసిన సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మరియు పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్ కి శాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపిన వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచ్ రమేష్ నాయక్ జన్మదిన వేడుకలు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పల్గు తండ సర్పంచ్ రమేష్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఫుల్ సింగ్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచ్ రమేష్ నాయక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, కిసాన్ సెల్ అధ్యక్షుడు పర్వత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు పుల్లయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సూదిని జైపాల్ రెడ్డి సేవలు మరువలేనివి

కాంగ్రెస్ పార్టీ నాయకులు నిజామొద్దీన్, యద్మ శేషి రెడ్డి.



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామంలో కీర్తిశేషులు కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ సూదిని జైపాల్ రెడ్డి 84వ జయంతి సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వృద్దులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ నిజామోద్దీన్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేషిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రిగా దేశానికి గొప్ప సేవ చేసిన మహా నాయకుడు జైపాల్ రెడ్డి అని కొనియాడారు. ఆయన లోక్ సభలో ఉన్నప్పుడు ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు వచ్చిందని తెలిపారు. మా ప్రాంతా అభివృద్ధికి కూడా ఎంతో దోహదపడ్డ వ్యక్తి జైపాల్ రెడ్డి అని.. ఆయన చేసిన సేవలు ఎప్పటికీ మరువలేమన్నారు. విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తి జైపాల్ రెడ్డి అని ఆయన స్మృతులు ఎప్పుడూ మా మధ్య ఉంటాయని పేర్కొన్నారు. మాజీ కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి ఒక సెక్యులర్ లీడర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. సెంట్రల్ క్యాబినెట్ మంత్రిగా క్రియాశీలకంగా వ్యవహరించారన్నారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. కుల, మత, ప్రాంత బేధం చూడకుండా ప్రజా సేవ చేసిన గొప్ప నాయకుడు జైపాల్ రెడ్డి అని కీర్తించారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు యద్మ శేషి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ నిజాముద్దీన్, తలసాని లక్ష్మారెడ్డి,తలసాని శ్రీధర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు అధిరాల యాదయ్య, అనురాధ జంగయ్య గౌడ్, అక్షయ విశ్వేశ్వర్, మార్చాల శ్రీశైలం, జీడిగ అంజిరెడ్డి, తలసాని జితేందర్ రెడ్డి,పురం శ్రీనివాస్ రెడ్డి, దున్న రామాశీజన్,మేకల కుర్మయ్య, గుత్తి పరమేశ్వర్, సోషల్ మీడియా ఇన్చార్జి మేకల స్వామి,మోటపురం సందీప్, ఓర్స శశిధర్,బర్రె కృష్ణయ్య, అన్వర్, బోయిని మల్లేష్, ఇడామోని తిరుపతయ్య, మధు కల్యాణ్, ఆవ బీరయ్య, వెంకయ్య, శ్రీనివాసులు పర్వతాలు రాజు రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# దేశ రక్షణలో యువత భాగస్వామ్యం కావడం అభినందనీయం





వారి కుటుంబ సభ్యులను సన్మానించిన సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్యగౌడ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** అహర్నిశలు దేశ రక్షణ కోసం పాటుపడుతున్న జవాన్ల సేవలు వెలకట్టలేనివని సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, ఆర్య వైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ లు అన్నారు. మండల కేంద్రంలోనీ గ్రామ పంచాయతీ అవరణలో సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో మాజీ సైనికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మట్ట చంద్రశేఖర్ గౌడ్ అధ్యక్షతన ఆర్మీ డే నిర్వహించిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశసేవ చేయడం గొప్ప వరమని, ఇలాంటి అవకాశం అందరికి రాదన్నారు. జవాన్లు కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ ఎండ, వాన, చలిని లెక్క చేయకుడా తమ ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి దేశసేవ చేస్తున్నారని పేర్కొన్నారు. నిత్యం లక్షల మంది సైనికులు కంటికి రెప్పలా దేశాన్ని కాపడుతుంటారని, వారి త్యాగలవల్లే నేడు మనం ప్రశాంత జీవనం గడుపుతున్నామని పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఎక్కువగా ఆర్మీలో యువత భాగస్వామ్యం కావడం అభినందనీయం అన్నారు. అనంతరం సైనికులకు, మాజీ సైనికులకు, వారి కుటుంబ సభ్యులకు శాలువాలతో సన్మానించి, ఆ సంఘం నూతన కాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బస్సమోని శ్రీను ముదిరాజ్, మాజీ సైనికులు సంఘం ఉపాధ్యక్షుడు పురుషోత్తమ చారి, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ సంజీవ్ కుమార్ యాదవ్, బీజేపీ సీనియర్ నాయకులు చిందం కృష్ణయ్య, మట్ట మదన్ గౌడ్, వార్డు సభ్యులు క్రిస్టల్, పుల్లయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేడు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న ఎమ్మెల్యే



**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ జనవరి: 16** రామగుండం ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజ్ ఠాగూర్ ,ఆదేశాల మేరకు ఈ నెల 17 న శనివారం రోజున రామగుండం మజీద్ కార్నర్ చౌరస్తా లో 20 కోట్ల రూపాయలు తో పలు అభివృద్ధి పనులు కు ఎమ్మెల్యే శంకుస్థాపన చేయనున్నారు ఈ యొక్క కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ముందుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సభ స్థలాన్ని పరిశీలించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అయోధ్య సింగ్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, రామగుండం పట్టణ అధ్యక్షుడు హరిప్రసాద్, రామగుండం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలి అని కోరారు.

## ఇన్ఫోసిస్ లాభం రూ.6,654 కోట్లు



ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) మూడో త్రైమాసికానికి (అక్టోబరు– డిసెంబరు) ఇన్ఫోసిస్ ఏకీకృత ప్రాతిపదికన రూ.6,654 కోట్ల నికర లాభాన్ని ప్రకటించింది. 2024–25 ఇదే కాల లాభం రూ.6,806 కోట్లతో పోలిస్తే 2.2 శాతం తగ్గింది. కొత్త కార్మిక చట్టాలను (లేబర్ కోడ్) అమలు చేసేందుకు ఉద్యోగుల గ్రాట్యుటీ, లీవ్ ఎన్క్యాష్మెంట్ కోసం 143 మి. డాలర్ల(దాదాపు రూ.1,289 కోట్లు)ను కేటాయించడం వల్లే లాభం తగ్గిందని కంపెనీ చెబుతోంది. ఈ కోడ్‌ల వల్ల వార్షికంగానూ సుమారు 15 బేసిస్ పాయింట్ల మేర ప్రభావం పడొచ్చని తెలిపింది. టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్‌లు కూడా వరుసగా రూ.2128 కోట్లు, రూ.718 కోట్ల మేర లేబర్ కోడ్ అమలుకు కేటాయించిన సంగతి విదితమే. ఇన్ఫీ కార్యకలాపాల ద్వారా ఆదాయం రూ.41,764 కోట్ల నుంచి 8.89 శాతం పెరిగి రూ.45,479 కోట్లకు చేరింది. 2025–26 జులై–సెప్టెంబరుతో పోలిస్తే అక్టోబరు– డిసెంబరులో సంస్థ నికర లాభం 9.6 శాతం తగ్గగా.. ఆదాయం 2.2 శాతం పెరిగింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి స్థిరకరెన్సీ రూపేణా ఆదాయ వృద్ధి అంచనాను 3– 3.5 శాతానికి పెంచింది. ఇంతకు మునుపు 2–3 శాతం వృద్ధిని అంచనా వేసింది. సమీక్షా త్రైమాసికంలో మొత్తంగా 4.8 బిలియన్ డాలర్ల విలువైన పెద్ద కాంట్రాక్టులను దక్కించుకుంది. బ్రిటన్‌కు చెందిన నేషనల్ హెల్త్ సర్వీస్ నుంచి అత్యధికంగా 1.6 బిలియన్ డాలర్ల కాంట్రాక్టును కంపెనీ పొందింది. కంపెనీ సీఈఓ సలీల్ పరేఖ్‌కు రిస్ట్రిక్టెడ్ స్టాక్ యూనిట్స్ (ఆర్ఎస్‌యూ) రూపంలో రూ.3 కోట్ల మార్కెట్ విలువ చేసే స్టాక్ ఇన్సెంటివ్స్‌ను మంజూరు చేసేందుకు బోర్డు ఆమోదం తెలిపింది.

## విదేశీ వాణిజ్యంలో చైనా రికార్డ్



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గతేడాది చైనా వాణిజ్యంపై అనేక ఆంక్షలు పెట్టడంతో పాటుగా భారీగా టారిఫ్‌లను పెంచినప్పటికీ రికార్డ్ విదేశీ వాణిజ్యాన్ని నమోదు చేసింది. 2025లో చైనా వస్తువుల విదేశీ వాణిజ్యం ఏడాది ప్రాతిపదికన 3.8 శాతం పెరిగి 45.47 ట్రిలియన్ యువాన్లకు (6.51 ట్రిలియన్ డాలర్ల) చేరుకుంది. ఇది సరికొత్త రికార్డును సృష్టించడమే కాకుండా, బలమైన వాణిజ్యానికి నిదర్శనమని చైనా జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ కస్టమ్స్ వెల్లడించింది. గత ఏడాది కూడా ప్రపంచంలోనే అతిపెద్ద వస్తువుల వాణిజ్య దేశంగా చైనా తన స్థానాన్ని నిలబెట్టుకుందని పేర్కొంది. 2025లో చైనా ఎగుమతులు ఏడాది ప్రాతిపదికన 6.1 శాతం పెరిగి 26.99 ట్రిలియన్ యువాన్లకు చేరుకోగా, దిగుమతులు 0.5 శాతం పెరిగి 18.48 ట్రిలియన్ యువాన్లుగా నమోదయ్యాయి. "అంతర్జాతీయ వాతావరణం తీవ్రమైన మార్పులకు లోనవుతూ, ప్రపంచ ఆర్థిక, వాణిజ్య క్రమం ప్రధాన సవాళ్లను ఎదుర్కొంటున్న సంక్లిష్ట పరిస్థితుల్లోనూ చైనా విదేశీ వాణిజ్య రంగం సాధించిన విజయాలు అసాధారణమైనవి. ఎంతో కష్టపడి సాధించినవి." అని జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ కస్టమ్స్ (జీఏసీ) డిప్యూటీ హెడ్ వాంగ్ జున్ పేర్కొన్నారు. సంక్లిష్టమైన బాహ్య వాతావరణం నుంచి ఒత్తిడి ఉన్నప్పటికీ సాధించిన ఈ విజయాలు.. చైనా విదేశీ వాణిజ్య సంస్థల నాణ్యతలో మెరుగుదలని, ఉత్పత్తుల పోటీతత్వాన్ని, అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా మారే సామర్థ్యాన్ని పూర్తిగా నిరూపిస్తాయని చైనీస్ అకాడమీ ఆఫ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ అండ్ ఎకనామిక్ కోఆపరేషన్ రీసెర్చ్ ఫెలో బాయి మింగ్ తెలిపారు.

# ఘనంగా ఎన్‌టీపీసీలో ముగ్గుల పోటీల ముగింపు

**ముఖ్య అతిథులుగా పుష్ప ఫెమ్ కేశవ, ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్**



**అగ్ని ధార న్యూస్, ( రామగుండం):** ఎన్‌టీపీసీ పరిధిలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమం శుక్రవారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి పుష్ప సినిమా ఫేమ్ కేశవతో పాటు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు అతిథులు బహుమతులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు భారతీయ సంప్రదాయాలను పరిరక్షించడమే కాకుండా మహిళల్లోని సృజనాత్మకతను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ముగ్గుల పోటీలు పండుగల సందడి, సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.ఎన్‌టీపీసీ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముగ్గులతో అలంకరించిన ప్రాంగణం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## జనగామ లోని త్రిలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**అగ్నిదారన్యూస్ గోదావరిఖని** సోమనాథ్ దేవాలయం పునర్ నిర్మించి1000 సంవత్సరాలు అయితున్న సందర్భంగా దేశ ప్రధానమంత్రి సోమనాథ జ్యోతిర్లింగ క్షేత్రాన్ని సందర్శించిన అనంతరం దేశంలోని శివాలయాలను దర్శించాలని ఇచ్చిన పిలుపుమేరకు జనగామ మండల బిజెపి అధ్యక్షులు గుండెబోయిన భూమయ్య ఆధ్వర్యంలో ప్రాచీన త్రిలింగేశ్వర ఆలయంలో ప్రధాన అర్చకుడు గణపతి శర్మ వేదమంత్రోచరణ మధ్య పరమేశ్వరునికి అభిషేకం అర్చన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు క్యాతం వెంకటరమణని అర్చకులు ఉత్తరీయం తో సత్కరించారు. అనంతరం బిజెపి రాష్ట్ర నాయకులు క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ... జనగామ లోని భీమేశ్వర సహిత త్రిలింగేశ్వర దేవాలయం ప్రాచీనమైన ప్రాశస్తం కలిగిన దేవాలయం అని కాకతీయుల కాలంలో తెలంగాణను త్రిలింగ దేశంగా పరిగణించేవారని రుద్రమదేవుడు పాలించిన కాలంలో క్రీ,శ1158–1195లలో జనగామలో త్రిలింగేశ్వర దేవాలయాన్ని, బ్రహ్మసూత్ర భీమేశ్వర దేవాలయాన్ని అనేకమంది ఋషులు మహర్షులచే నిర్మించబడినదని అంతటి మహిమాన్వితం గల ఈ దేవాలయాన్ని కాకతీయుల చివరి రాజైన రాణి రుద్రమదేవి మనవడు ప్రతాపరుద్రుడు పరిపాలిస్తున్న కాలంలో ఢిల్లీ సుల్తాన్ అల్లావుద్దీన్ ఖిల్జీ 1303,1309,1318,1320 సంవత్సరాలలో4 సార్లు దండయాత్ర చేసి ప్రతాపరుద్రుని చేతిలో ఓడిపోయిన అల్లావుద్దీన్ ఖిల్జి 5వ సారి 1323 లో తన లక్షలాదిమంది ముస్కర సైన్యంతో ప్రతాపరుద్రుని ఓడించి కాకతీయ సామ్రాజ్యాన్ని హస్తగతం చేసుకున్న నేపథ్యంలో అనేక హిందూ దేవాలయాలను విధ్వంసం చేశారని అందులో ఒకటి జనగామ త్రిలింగేశ్వర, భీమేశ్వర దేవాలయాలు కూడా వారి విద్రోహ కాండకు బలైనవని తెలియజేశారు. ఇప్పటికి కూడా కొద్దిమంది ముష్కరులు హిందూ దేవాలయాలను చేస్తూ హిందూ ధర్మాన్ని అపహాస్యం చేస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మచ్చ విశ్వాస్, ఇరుగురాల శివకుమార్, పంగ రవి క్యాదసి శంకర్ గుండెబోయిన పృథ్వి రాజు బియ్యాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# వెంకటాపురం, వాజేడు మండలాల జోలికొస్తే ఊరుకోం!

**జిల్లా మార్పు ప్రతిపాదనను తీవ్రంగా ఖండిస్తున్నాం.**

**తిరిగి ఖమ్మంలో కలపడం అంటే ఈ ప్రాంతాన్ని నాశనం చేయడమే**

**జేఏసీ ములుగు,(భూపాలపల్లి) జిల్లా సాధన సమితి కన్వీనర్ డా, మార్శల్ దుర్గం నగేష్**



**అగ్నిధార న్యూస్ ,(వెంకటాపురం ):**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దశాబ్దాల పాటు వెనుకబడి ఉన్న వెంకటాపురం, వాజేడు మండలాలను మళ్లీ అదే జిల్లాలో కలిపేందుకు జరుగుతున్న కుట్రలను వాజేడు వెంకటాపురం మండలాలు జే ఏ సి ములుగు,(భూపాలపల్లి) జిల్లా సాధన సమితి కన్వీనర్ డాక్టర్ మార్శల్ దుర్గం నగేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ఇటీవల శాసనసభలో జిల్లాల పునర్విభజనపై వచ్చిన వార్తలను ప్రస్తావిస్తూ, ఈ ప్రతిపాదనను తాము ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

**అభివృద్ధి ఆగిపోవాలా?**

ఈ సందర్భంగా డాక్టర్ నగేష్ మాట్లాడుతూ.. "గతంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నప్పుడు ఈ రెండు మండలాలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. కేవలం భౌగోళిక దూరం వల్లే పాలన అందక ఈ ప్రాంత వాసులు దశాబ్దాల పాటు వివక్షకు గురయ్యారు. ఇప్పుడు భూపాలపల్లి (ప్రస్తుతం ములుగు) జిల్లాలో భాగంగా ఉండి అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతాలను మళ్లీ వెనక్కి నెట్టాలని చూడటం దుర్మార్గం" అని మండిపడ్డారు.

**రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల బతుకులతో ఆడుకోవద్దు**

జిల్లా పునర్విభజన పేరుతో రాజకీయ ప్రయోజనాల కోసం లేదా కొందరు నేతల స్వార్థం కోసం ప్రజలను ఇబ్బందులకు గురి చేయవద్దని ఆయన హెచ్చరించారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ముంపు మండలాల సమస్య వేరని, దానిని సాకుగా చూపి మారుమూల ఉన్న వెంకటాపురం, వాజేడు మండలాలను బలవంతంగా కలపాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఘాటుగా స్పష్టం చేశారు.

**ఆందోళన తప్పదు..**

ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను విస్మరించి ముందుకు వెళ్తే, ఈ ప్రాంత ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని నగేష్ హెచ్చరించారు. ఈ మండలాల ప్రజలు భూపాలపల్లి/ములుగు జిల్లాల పరిధిలోనే సౌకర్యంగా ఉన్నారని, పాలనను చేరువ చేసిన ప్రస్తుత వ్యవస్థనే కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు.

# రూ.86 లక్షలతో అంబేద్కర్ పార్క్‌కు శంకుస్థాపన

**గోదావరిఖనిలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్**



**అగ్నిధార న్యూస్, (రామగుండం):** పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖని మున్సిపల్ చౌరస్తా ప్రాంతంలో సింగరేణి నిధులతో రూ.86 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంబేద్కర్ పార్క్‌కు శుక్రవారం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు విశ్రాంతి, వినోదం కల్పించేలా అంబేద్కర్ పార్క్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజా ప్రయోజనకరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపొందించడం, ప్రజలకు ఆరోగ్యకర వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఇలాంటి అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. అంబేద్కర్ పార్క్ నిర్మాణం పూర్తయ్యాక గోదావరిఖని ప్రజలకు ఒక ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని, పిల్లలు, వృద్ధులు, యువతకు ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తుది జాబితా తయారు



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి టౌన్** తెలంగాణ ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఈనెల 13వ తేదీన ప్రచురించిన 74 డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్లలో ఎలాంటి అభ్యంతరాలు రానందున, వాటిని ఫైనల్ చేస్తూ, 74 పోలింగ్ స్టేషన్‌ల వారీగా ఫైనల్ ఓటర్ లిస్ట్ తయారు చేసి శుక్రవారం రోజున ప్రచురించామని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ వివరాలు తెలిపారు. ప్రతి వార్డుకు రెండు పోలింగ్ స్టేషన్ల చొప్పున, 5వ వార్డు 11వ వార్డులకు 3 పోలింగ్ స్టేషన్ల చొప్పున మొత్తం 74 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడమైనది అన్నారు. మొత్తం 43,789 ఓటర్లలో 21,660 పురుషులు, 22,127 స్త్రీలు, ఇద్దరూ ఇతర ఓటర్లు ఉన్నారు అని తెలిపారు.

# ట్రాఫిక్ నిబంధనల పాటనలో ప్రభుత్వ ఉద్యోగులు ఆదర్శంగా నిలవాలి

**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**అగ్నిధార న్యూస్,(రామగుండం):** ట్రాఫిక్ నిబంధనలను తాము పాటించడమే కాకుండా, ఇతరులు కూడా అనుసరించేలా అవగాహన కల్పించడంలో ప్రభుత్వ ఉద్యోగులు కీలక పాత్ర పోషించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. "ఎరైవ్ ఎలైవ్ క్యాంపెయిన్"లో భాగంగా గోదావరిఖని పోలీసుల ఆధ్వర్యంలో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణను సామాజిక బాధ్యతగా భావించి ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని సూచించారు. సమాజంలో గౌరవ స్థానంలో ఉన్న ఉద్యోగులు తమ భద్రత, రక్షణ పట్ల ఉన్న స్వంత ఆలోచనలను ప్రజలకు వివరించినప్పుడు మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. నగరంలో రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించేందుకు ట్రాఫిక్ పోలీస్ అధికారులతో సమన్వయంగా నగర పాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. అన్ని ప్రభుత్వ విభాగాల ఉద్యోగులు సమష్టిగా కృషి చేస్తే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు వెడల్పు పెంపుతో పాటు పలు కార్యక్రమాలను నగర పాలక సంస్థ అమలు చేస్తోందని తెలిపారు. జిల్లా కేంద్రంలో రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాలను తరచుగా నిర్వహిస్తూ, అందులో వచ్చిన సూచనలను అమలు చేస్తున్నామని చెప్పారు. పోలీస్ అధికారులు ఇచ్చే సలహాలు, సూచనలను నగర పాలక సంస్థ స్వీకరిస్తుందని, టైమ్ మేనేజ్‌మెంట్ పాటిస్తే ప్రమాదాలను కొంతవరకు నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ దిశగా మున్సిపల్ సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి మాట్లాడుతూ, "ఎరైవ్ ఎలైవ్ క్యాంపెయిన్" ఉద్దేశ్యాన్ని వివరించడంతో పాటు రోడ్డు ప్రమాదాల్లో కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలను వివరించారు. ట్రాఫిక్ ఏసీపీ సి. హెచ్. శ్రీనివాస్ మాట్లాడుతూ, ఇంటి నుంచి వాహనం పై బయలుదేరేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదని, 18 సంవత్సరాల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని సూచించారు. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను సత్వరంగా ఆసుపత్రికి తరలిస్తే ప్రభుత్వం నుంచి నగదు పురస్కారం లభించడంతో పాటు, బాధితుడికి రూ. 1.50 లక్షల విలువైన వైద్య సేవలు ఉచితంగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, ప్రభుత్వ సార్వజనిక ఆసుపత్రి ఆర్ఎంఓ కృపా భాయ్, గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి, రవాణా శాఖ అధికారి లింగయ్య, ఆర్&బీ, ఆర్టీసీ, మున్సిపల్ తదితర ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు



# వాకీ టాకీ విక్రయాలు.. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషోకు జరిమానా

చట్టవిరుద్ధంగా వాకీ టాకీలను విక్రయిస్తున్న పలు ఈ-కామర్స్ సంస్థలపై కేంద్ర వినియోగదారుల రక్షణ ప్రాధికార సంస్థ సుమోటోగా చర్యలు చేపట్టింది. అమెజాన్, ఫ్లిప్‌కార్ట్, మీషో సహా పలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై మొత్తంగా రూ.44లక్షల వరకు జరిమానా విధించింది. వినియోగదారుల రక్షణ, టెలికాం చట్టాలను ఉల్లంఘించి పలు ఈ-కామర్స్ సంస్థలు నిబంధనలకు అనుగుణంగా లేని ఉత్పత్తులను లిస్ట్ చేసి విక్రయిస్తున్నట్లు సీసీపీఏ గుర్తించింది. సాధారణంగా 446.0-446.2 ఓఊళి బ్యాండ్‌లోని పర్సనల్ మొబైల్ రేడియోలకు మాత్రమే లైసెన్స్ మినహాయింపు వర్తిస్తుంది. మిగతా వాటి దిగుమతి, విక్రయాల కోసం తప్పనిసరిగా ఎక్విప్‌మెంట్ టైప్ అప్రూవల్ సర్టిఫికెట్ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేగాక, లైసెన్సింగ్ నిబంధనలకు సంబంధించిన వివరాలను కూడా విక్రయదారులు స్పష్టంగా తెలియజేయాలి. అయితే, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్, మీషో, జియో మార్ట్ తదితర ఈ-కామర్స్ సంస్థలు ఈ నిబంధనలను ఉల్లంఘించినట్లు అఅఖం తెలిపింది. లైసెన్స్ మినహాయింపు ఫ్రీక్వెన్సీ రేంజ్ దాటి ఉన్న వాకీ టాకీలను ఈ కంపెనీలు విక్రయించినట్లు పేర్కొంది. ఇందుకు గానూ మీషో, మెటా, ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ సంస్థలకు రూ.10లక్షల చొప్పున జరిమానా విధించింది. చిమియా, జియో మార్ట్, టాక్ ప్రో,



మాస్క్‌మ్యాన్ టాయ్స్ సంస్థలకు రూ.లక్ష చొప్పున ఫైన్ వేసింది. వీటిలో మీషో, మెటా, చిమియా, జియో మార్ట్, టాక్ ప్రో ఇప్పటికే పెనాల్టీలు చెల్లించినట్లు సీసీపీఏ వెల్లడించింది.

# కుర్రాడిలా రెచ్చిపోతున్న డేవిడ్ భాయ్.. టీ20ల్లో అరుదైన రికార్డు!

ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ వయసు పైబడుతున్నా కొద్దీ కుర్రాడిలా రెచ్చిపోతున్నాడు. 39 ఏళ్లలోనూ తనలో చేవ తగ్గలేదని నిరూపిస్తూ తన బ్రాండ్ క్రికెట్‌తో అభిమానులను అలరిస్తున్నాడు. రెండేళ్ల క్రితం అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన వార్నర్.. ఫ్రాంచైజీ క్రికెట్‌లో సెంచరీలతో విరుచుకుపతున్నాడు. బిగ్‌బాష్ లీగ్‌లో విధ్వంసక శతకంతో రికార్డు నెలకొల్పాడు. పొట్టి ఫార్మాట్‌లో పదోసారి మూడంకెల స్కోర్ అందుకోవడంతో పాటు14 వేల పరుగుల మైలురాయిని అధిగమించాడీ చిచ్చరపిడుగు. ఫార్మాట్ ఏదైనా దూకుడే మంత్రంగా చెలరేగే డేవిడ్ వార్నర్ స్వదేశంలో జరుగుతున్న బిగ్‌బాష్ లీగ్‌లో సెంచరీలతో మెరుస్తున్నాడు. జనవరి 3వ తేదీన హోబర్ట్ హరికేన్స్ బౌలర్లను ఉతికేస్తూ 57 బంతుల్లోనే వంద కొట్టి.. 130 పరుగులతో అజేయంగా నిలిచాడీ మాజీ ప్లేయర్. అంతర్జాతీయ, ఫ్రాంచైజీ టీ20ల్లో అతడికి 9వ సెంచరీ అది. తాజాగా సిడ్నీ సిక్సర్స్ బౌలర్ల భరతం పట్టిన అతడు.. 101 రన్స్‌తో జట్టును గెలిపించాడు. గత నాలుగు మ్యాచుల్లో వార్నర్ స్కోర్లు.. 110 నాటౌట్, 82, 67 నాటౌట్, 130 నాటౌట్.

**14 వేల క్లబ్‌లో.. ఆ ముగ్గురితో**

పొట్టి ఫార్మాట్‌లో వార్నర్ అరుదైన ఘనత సాధించాడు. సిడ్నీ సిక్సర్స్‌పై సెంచరీతో వీరవిహారం చేసిన అతడు అంతర్జాతీయ, ఫ్రాంచైజీ టీ20ల్లో 14 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. మొత్తంగా ఈ ఫీట్ నెలకొల్పిన నాలుగో బ్యాటర్‌గా అవతరిచాడతడు. వార్నర్ కంటే ముందు వెస్టిండీస్ మాజీ ఓపెనర్ క్రిస్ గేల్, మాజీ ఆల్‌రౌండర్ కీరన్ పొలార్డ్, ఇంగ్లండ్ మాజీ ఓపెనర్ అలెక్స్ హేల్స్ ఈ మైలురాయికి చేరుకున్నారు. ప్రస్తుతం గేల్ 14,562 రన్స్‌తో అగ్రస్థానంలో ఉన్నాడు. పొలార్డ్ 14,462 పరుగులతో, అలెక్స్ 14,449 రన్స్‌తో రెండు, మూడు స్థానాల్లో కొనసాగుతున్నారు. వార్నర్ 14,028 రన్స్‌తో నాలుగో స్థానంలో నిలిచాడు.

**విజయంతో వీడ్కోలు**

రెండేళ్ల క్రితం సొంతగడ్డపై పాకిస్థాన్‌తో జరిగిన సిడ్నీ టెస్టుతో సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు వార్నర్. అనంతరం భారత్‌లో వరల్డ్ కప్ ట్రోఫీ గెలుపొదాక వన్డేలకు వీడ్కోలు పలికేసిన డేవిడ్ భాయ్.. టీ20 వరల్డ్ కప్‌తో మూడు ఫార్మాట్ల నుంచి వైదొలిగాడు. తన సుదీర్ఘ కెరీర్‌లో బాదుడే పరమావధిగా అభిమానులను అలరించిన వార్నర్ పలు రికార్డులు తన పేరిట రాసుకున్నాడు. టెస్టులు, వన్డేలు, టీ20ల్లో అత్యధిక శతకాలు బాదిన తొలి ఓపెనర్‌గా మరొక రికార్డు లిఖించాడీ లెఫ్ట్ హ్యాండర్. ఏకంగా భారత లెజెండ్ సచిన్ టెండూల్కర్ (ఘుష్ట్రఅఅ ఎవఅఎబశ్రీఝుతీ) రికార్డు బద్దలు కొట్టాడీ ఆసీస్ స్టార్. ప్రస్తుతానికి వార్నర్ 49 సెంచరీలతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. సచిన్ 45 శతకాలతో రెండో స్థానంలో ఉన్నాడు. మరో విషయం ఏంటంటే.. వార్నర్ 451 ఇన్నింగ్స్‌ల్లో ఈ మైలురాయికి చేరుకోగా.. మాస్టర్ బ్లాస్టర్ 342 ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించాడు.




## కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చట్టాలు రద్దు చేయాలి.

**సంయుక్త కిసాన్ మోర్చా నిరసన కార్యక్రమంలో**

**ఎస్కే యం,టియు నాయకుల పిలుపు**

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని జనవరి 16న నారాయణగూడ ఫ్లైఓవర్ దగ్గర జరిగిన నిరసన కార్యక్రమం లో సంయుక్త కిసాన్ మార్చా (ఎస్ కే యం), కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్లు టీ సాగర్,పశ్య పద్మ, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్,ఆర్ వెంకట్రాములు, జక్కుల వెంకటయ్య, తుకారాం నాయక్,విజయ్ లు మాట్లాడుతూ... 4 లేబర్ కోడ్ లు, విద్యుత్ సవరణ బిల్లు, విత్తన చట్టం, విబి జి రామ్ జి బిల్లును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు పిలుపునిచ్చారు. విద్యుత్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు తెలియజేయాలని నల్ల జెండాలు ,నల్ల బ్యాడ్జీలతో జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. గత 11 సం?రాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజల హక్కులను కాలారాయడమే కాక, రాష్ట్రాల హక్కులను హరిస్తూ చట్టాలను చేసింది. ఒక వైపున ప్రజాసంక్షేమం వల్లిస్తూనే. మరో వైపున కార్పొరేట్లకు లక్షల కోట్లు దోచిపెడుతున్నది. మోడీ పాలనలో కార్పొరేట్ సంస్థలకు రూ. 18 లక్షల కోట్లు రాయితీలు ఇచ్చింది. చివరికి ప్రభుత్వ రంగ సంస్థలను అదానీ, అంబానీలకు కట్టబెడుతున్నది. అత్యంత ప్రమాదకరమైన లేబర్ కోడ్లను అమలు చేసి కార్మికుల హక్కులను కాలరాసింది. 29 కార్మిక చట్టాలను 4 కోడ్ లుగా మార్చింది. కార్మికులు ట్రేడ్ యూనియన్లు పెట్టుకోవడానికి ఆంక్షలు పెట్టడం, వృత్తి రక్షణ, ఆరోగ్యం, పని పద్ధతులు, కార్మికుల హక్కులు లేకుండా చస్తున్నది. పై 4 కోడ్ ల వలన గతంలో 100 మంది కార్మికులు పని చేసే రంగాన్ని ట్రేడ్ యూనియన్ చట్టాల కింద గుర్తించగా, మార్చిన విధానాల వల్ల ఆ సంఖ్యను 300లకు పెంచారు. 300 లోపు కార్మికులు పని చేసే కంపెనీ పై ప్రభుత్వానికి ఎలాంటి బాధ్యతక ఉండదు. జాతీయ విత్తన బిల్లు ద్వారా బిల్లు ద్వారా తెనాలి ఖండించే రైతాంగానికి విత్తనాలు పండించే రైతాంగానికి ఏ రకమైన ప్రయోజనం లేదు విత్తనాల రేట్లు గాని నష్టపోయిన సందర్భంగా పరిహారంగానే నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు లేకుండా కేంద్రమే తన ఇష్టానుసారంగా బడా కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు."వికసిత్ భారత్- జి రామ్ జీ" చట్టాన్ని రద్దు చేయాలివామపక్షాల పోరాట ఫలితంగా "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారంటీ చట్టం -2005ళీ రూపొందింది. రాష్ట్రాల వాటాని పెంచి కేంద్రం తన బాధ్యత నుంచి తప్పుకొని మహాత్మా గాంధీ పేరునే తొలగించడం దుర్మార్గమని అన్నారు.

## సొంత గ్రామంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య వీరంగం

**ఉప సర్పంచ్ బేగరి రాజు పై దాడి చేసిన ఎమ్మెల్యే, ఆయన అనుచరులు**

**సర్పంచ్ ఎలక్షన్లో సొంత గ్రామంలో తను నిలబెట్టిన అభ్యర్థి ఓటమి జీర్ణించుకోలేక ఇవన్నీ చేస్తున్నాడని బాధితులు ఆరోపణ**

**తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీ బ్యానర్లు చించివేత**

**చేవెళ్ల :** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎలక్షన్లో ఎమ్మెల్యే కాలే యాదయ్య సొంత గ్రామంలో ఆయన నిలబెట్టిన అభ్యర్థి రవీందర్ రెడ్డి పైన అనంతరాములు అనే వ్యక్తి భారీ మెజారిటీతో గెలవడం ఎమ్మెల్యే కాలే యాదయ్య ఇప్పటికి జీర్ణించుకోలేకపోతున్నారు. గెలిచిన వ్యక్తి ఇటీవల చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్చ, మాజీ ఎమ్మెల్సీ యాదిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. అప్పటినుండి సర్పంచ్ అనంతరాములు మరియు ఉప సర్పంచ్ బేగరు రాజు మరియు కాంగ్రెస్ పార్టీ కి చెందిన సీనియర్ నాయకులు కార్యకర్తల పైన అనునిత్యం ఏదో ఒక విధంగా రెచ్చగొడుతూ వారితో గొడవ పడుతూ గ్రామంలో ఇబ్బందులకు గురి చేస్తున్నాడు. సంక్రాంతి పండుగ సందర్భంగా చింతల్ పేట్ గ్రామంలో సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బ్యానర్లు వేయించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన అన్ని బ్యానర్లను ఎమ్మెల్యే దగ్గరుండి చించి వేశారు. ఉప సర్పంచ్ బేగరు రాజుకు ఫోన్ చేసి లంజాకొడక అనిసంబోధిస్తూ ఇష్టం వచ్చినట్లు పెట్టి ఎక్కడున్నా ఉన్న దగ్గర రావాలని చెప్పేసి పిలిపించుకున్నారు. తరువాత ఎమ్మెల్యే, ఆయన అనుచరులు అందరు కలిసి ఉప సర్పంచ్ రాజు పైన అదే విధంగా సర్పంచ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన దాడి చేసారు. రు. ఎమ్మెల్యే స్థాయి వ్యక్తీ ఇలాంటి చిల్లర పనులు చేయడం చాలా సిగ్గు చేటు అని సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు.

## హాట్ బెలూన్ ఫెస్ట్ రెడీ

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో రంగురంగుల 'హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివెల్' ప్రారంభమైంది. శుక్రవారం మొదలైన ఈ వేడుక ఆదివారం వరకు మూడు రోజుల పాటు జరగనుంది. గోల్కొండ కోట సమీపంలోని గోల్ఫ్ క్లబ్ వేదికగా పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ఉత్సవాలను ప్రారంభించారుమంత్రి జూపల్లి కృష్ణారావు స్వయంగా హాట్ ఎయిర్ బెలూన్‌లో విహరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆకాశంలో గంటన్నర పాటు సుమారు 13 కిలోమీటర్లు ప్రయాణించారు. మంత్రి ప్రయాణించిన హాట్ ఎయిర్ బెలూన్ గోల్ఫ్ క్లబ్ నుంచి ప్రారంభమై అప్పాజీగూడ శివారులో దిగింది. హాట్ ఎయిర్ బెలూన్‌లో ప్రయాణించడం ఒక చిరస్మరణీయ అనుభవమని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్ట్ ద్వారా రాష్ట్ర పర్యాటక శాఖ ఒక సరికొత్త అధ్యయనానికి నాంది పలికిందని ఆయన అన్నారు. ఉదయం 18 హాట్ ఎయిర్ బెలూన్లలో దాదాపు 40 మంది ప్రయాణించారు. హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్ట్, డ్రోన్ ఫెస్ట్, కైట్ ఫెస్ట్ వంటి కార్యక్రమాలతో పర్యాటక శాఖ ప్రజలను ఆకట్టుకుంటోందని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సంస్కృతి, సాంకేతికతల కలయికతో పర్యాటక శాఖ ముందుకు వెళ్తోందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని అన్నారు. ఇలాంటి ఉత్సవాలు అంతర్జాతీయ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ హాట్ బెలూన్‌లో 45 నిమిషాల నుంచి ఒక గంట వరకు ప్రయాణం ఉంటుందని, వాతావరణ పరిస్థితులను బట్టి 8 నుంచి 10 కిలోమీటర్ల దూరం ప్రయాణించవచ్చని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు. హాట్ ఎయిర్ బెలూన్‌లో ఒక్కో రైడ్‌కు రూ.2,000 ఉంటుందని వారు వెల్లడించారు. వాతావరణ పరిస్థితులను బట్టి జనవరి 17, 18 తేదీలలో వేదికలను ఖరారు చేస్తామని అన్నారు. ఈ రోజు సాయంత్రం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో రైడ్ ఉంటుందని అధికారులు తెలిపారు.

## టీఎస్ ఐపాస్‌కు నీతిఅయోగ్‌కు ప్రశంస


**హైదరాబాద్ :** తమ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రూపకల్పన చేసిన టీఎస్ ఐపాస్ విధానం దేశంలోనే అత్యుత్తమమైనదని సాక్షాత్తు నీతి ఆయోగ్ తన తాజా నివేదికలో ప్రశంసించడం తెలంగాణకు గర్వకారణమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పారిశ్రామిక రంగంలో తెలంగాణ సాధించిన ప్రగతి, కేసీఆర్ దార్శనికతకు ఈ గుర్తింపే నిలువెత్తు నిదర్శనమని తెలిపారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణను పదేళ్ల కాలంలోనే దేశానికే పారిశ్రామిక దిక్సూచిగా మార్చడంలో టీఎస్ ఐపాస్ పోషించిన పాత్ర అత్యంత కీలకమని కేంద్ర ప్రభుత్వ సంస్థే చెప్పడం గొప్ప విషయమని ఆయన అభిప్రాయపడ్డారు. పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అడ్డంకులను తొలగించి, సింగిల్ విండో విధానంలో కేవలం 15 నుంచి 30 రోజుల్లోనే అన్ని అనుమతులు ఇచ్చేలా టీఎస్ ఐపాస్‌ను రూపొందించామని కేటీఆర్ గుర్తుచేశారు. అవినీతికి ఏమాత్రం తావులేని అత్యంత పారదర్శకమైన ఈ విధానాన్ని పదేళ్లపాటు చిత్తశుద్ధితో అమలు చేయడం వల్లే అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని వివరించారు. ఈ విధానం ద్వారా భారీ పరిశ్రమలతో పాటు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఓూఓఇ) విభాగంలో రూ. 2.6 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించామని తెలిపారు. తద్వారా రాష్ట్రంలో 25 లక్షల మందికి పైగా యువతకు ప్రత్యక్షంగా, పరోక్షంగా గౌరవప్రదమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం దేశ చరిత్రలోనే ఒక సువర్ణ అధ్యాయమని వ్యాఖ్యానించారు. గతంలో తమ ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, టీ-హబ్ వంటి వినూత్న కార్యక్రమాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించినట్లే, ఇప్పుడు టీఎస్ ఐపాస్‌కు కూడా లభించిందని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ దిగ్గజ సంస్థల నుంచి చిన్న పరిశ్రమల వరకు తెలంగాణ వైపు చూసేలా పెట్టుబడిదారుల్లో ఈ విధానం కొండంత విశ్వాసాన్ని నింపిందన్నారు. "ఇకనైనా కేసీఆర్ గారి ఆనవాళ్లు చెరిపేస్తామనే భ్రమల్లో బతికే అరాచక శక్తులు బుద్ధి తెచ్చుకుంటే మంచిది" అని పరోక్షంగా ప్రస్తుత ప్రభుత్వంపై ఆయన విమర్శలు గుప్పించారు. తెలంగాణ మోడల్ ఆచరణీయమని నీతి ఆయోగ్ చెప్పిన తర్వాత కూడా విమర్శలు చేయడం తగదని హితవు పలికారు.



# ప్రభాస్ అభిమానులకు గుడ్‌న్యూస్.. ‘స్పిరిట్’ విడుదల తేదీ ఖరారు!


రెబల్ స్టార్ ప్రభాస్ అభిమానులకు గుడ్‌న్యూస్. కనుమ పండుగ సందర్భంగా ప్రభాస్ 25వ చిత్రం ‘స్పిరిట్’ విడుదల తేదీని ప్రకటించారు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 5వ తేదీన థియోటర్లోకి రానుందని సందీప్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఈ పాన్ ఇండియా డైరెక్టర్ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ‘అర్జున్ రెడ్డి’, ‘యానిమల్’తో కొత్త ఒరవడి సృష్టించిన సందీప్ రెడ్డి వంగా ఈసారి రెబల్ స్టార్ 25వ సినిమాతో వస్తున్నారు. భారీ యాక్షన్ చిత్రంగా తెరకెక్కుతున్న స్పిరిట్‌పై అంచనాలు ఓ రేంజ్‌లో ఉన్నాయి. సెన్సేషనల్ డైరెక్టర్, పాన్ ఇండియా స్టార్ కలయికలో వస్తున్న మూవీ కావడంతో హైప్ మామూలుగా లేదు. డిసెంబర్31న “ఇండియన్ సినిమా.. మీ అజానుబాహుడిని చూడు. ఆజానుబాహు.. హ్యాపీ న్యూ ఇయర్ 2026” అంటూ స్పిరిట్ ఫస్ట్ లుక్‌ను సోషల్ మీడియాలో పెట్టారు సందీప్ రెడ్డి. ఈసారి కనుమ సందర్భంగా సినిమా విడుదల తేదీని వెల్లడించారు డైరెక్టర్. కాప్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించనుండగా, ఆయనకు జోడీగా బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి దిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది. పాన్ వరల్డ్ మూవీగా రాబోతున్న స్పిరిట్‌ను తెలుగు, హిందీ, ఇంగ్లీష్, తమిళ, మలయాళ, కన్నడ భాషలతో పాటు చైనీస్, జపనీస్, కొరియన్ భాషల్లో కూడా విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సినిమాలో వివేక్ ఒబెరాయ్, ప్రకాష్ రాజ్, కాంచన వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ సంగీతం అందిస్తుండగా.. భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.





# ప్రశాంత్ నీల్ యూనివర్స్‌లో అనిల్ కపూర్ కీలక అడుగు.. ఎన్టీఆర్ ‘డ్రాగన్’లో బలమైన పాత్ర


లమ్యాన్ ఆఫ్ మాసెస్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా, పాన్ ఇండియా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న భారీ చిత్రం ‘డ్రాగన్’ ఇప్పటికే దేశవ్యాప్తంగా భారీ అంచనాలు పెంచుకుంటోంది. ‘కేజీఎఫ్’, ‘సలార్’ వంటి బ్లాక్‌బస్టర్ల తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై సినీ వర్గాల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. తాజాగా ఈ సినిమాలో బాలీవుడ్ సీనియర్ స్టార్ అనిల్ కపూర్ భాగమవుతున్నారనే వార్తలు మరింత హీట్ పెంచుతున్నాయి. ఇప్పటికే ‘యానిమల్’ సినిమాలో రణబీర్ కపూర్ తండ్రిగా అనిల్ కపూర్ చేసిన పాత్రకు ప్రేక్షకుల నుంచి మంచి ప్రశంసలు దక్కాయి. వయసు పెరిగిన తర్వాత కూడా పవర్‌ఫుల్ క్యారెక్టర్లతో తన మార్క్ చూపిస్తున్న అనిల్, ఇప్పుడు ‘డ్రాగన్’లో కూడా అంతే బలమైన పాత్రలో కనిపించబోతున్నారనే చర్చ నడుస్తోంది. అధికారికంగా పాత్ర వివరాలు వెల్లడించకపోయినా, ఆయన షేర్ చేసిన ఓ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ఈ వార్తలకు బలం చేకూర్చింది. ఐఎండీబీ మోస్ట్ యాంటిసిపేటెడ్ ఇండియన్ మూవీస్ జాబితాలో ‘డ్రాగన్’ చోటు దక్కిన విషయాన్ని పరోక్షంగా హైలైట్ చేస్తూ, ఈ ప్రాజెక్ట్‌పై తన ఆసక్తిని అనిల్ కపూర్ వ్యక్తం చేశారు.ల ప్రశాంత్ నీల్ సినిమాల్లో సీనియర్ నటుల పాత్రలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుందన్న విషయం తెలిసిందే. ‘కేజీఎఫ్’లో సంజయ్ దత్‌ను భీకరమైన విలన్‌గా చూపించి కొత్త కోణంలో ఆవిష్కరించారు. అలాగే ‘సలార్’లో జగపతి బాబు, పృథ్వీరాజ్ సుకుమారన్ పాత్రలు కథకు బలమైన స్థంభాలుగా నిలిచాయి. అదే తరహాలో ‘డ్రాగన్’లో అనిల్ కపూర్ పాత్ర కూడా కథను మలుపు తిప్పే స్థాయిలో ఉంటుందనే అంచనాలు పెరుగుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి నిర్మిస్తున్నారు. ఎన్టీఆర్‌కు జోడీగా రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రం, ప్రశాంత్ నీల్ స్టైల్ మాస్ యాక్షన్‌తో పాటు స్ట్రాంగ్ ఎమోషనల్ క్యారెక్టర్ల మేళవింపుగా ఉండబోతుందని టాక్. మొత్తానికి, ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌కు తోడు అనిల్ కపూర్ లాంటి సీనియర్ స్టార్ జతకావడం ‘డ్రాగన్’ సినిమాను మరింత ఆసక్తికరంగా మార్చుతోంది. పాత్ర వివరాలు బయటకు వస్తే, ఈ హైప్ ఇంకెంత పెరుగుతుందో చూడాలి.



# విజయ్ సేతుపతి పూరి జగన్నాథ్ కాంబోలో ‘స్లమ్ డాగ్’.. కనుమ కానుకగా ఫస్ట్ లుక్ రిలీజ్

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి హీరోగా, డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ దర్శకత్వంలో సినిమా అనౌన్స్ అయినప్పటి నుంచే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. పూరి స్టైల్ మాస్ నేరేటివ్‌కి, విజయ్ సేతుపతి పవర్‌ఫుల్ యాక్టింగ్ కలిస్తే ఎలాంటి అవుట్‌పుట్ వస్తుందన్న ఆసక్తి సినీ వర్గాల్లో గట్టిగా కనిపించింది. అయితే ఈ ప్రాజెక్ట్ నుంచి టైటిల్, ఫస్ట్ లుక్ విషయంలో మేకర్స్ చాలా కాలంగా సస్పెన్స్ మెయింటేన్ చేశారు. ఆ సస్పెన్స్‌కు నేడు తెరపడింది. కనుమ పండుగ సందర్భంగా, అలాగే విజయ్ సేతుపతి పుట్టినరోజు కానుకగా ఈ సినిమాకు సంబంధించిన టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ అధికారికంగా విడుదల చేశారు. ఈ సినిమాకు “స్లమ్ డాగ్” అనే ఇంట్రెస్టింగ్ అండ్ పవర్‌ఫుల్ టైటిల్‌ను లాక్ చేయగా, ఫస్ట్ లుక్ కూడా అదే స్థాయిలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో విజయ్ సేతుపతి ఓ అంధుని పాత్రలో కనిపించడం ప్రధాన ఆకర్షణగా మారింది. కళ్లకు చూపు లేని పాత్రలో ఉన్నప్పటికీ, చేతిలో కత్తి పట్టుకుని ఉన్న అతని లుక్ సినిమా కథలో బలమైన కాన్‌ఫ్లిక్ట్, ఇంటెన్స్ ఎమోషన్స్ ఉండబోతున్నాయనే సంకేతాన్ని ఇస్తోంది. సాధారణంగా చూసిన పాత్రలకు భిన్నంగా, పూర్తి స్థాయి పెర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్‌లో విజయ్ సేతుపతి కనిపించబోతున్నాడని ఫస్ట్ లుక్ స్పష్టంగా చెబుతోంది. పూరి జగన్నాథ్ సినిమాలంటే మాస్, రా అండ్ రియలిస్టిక్ టోన్‌కు కేరాఫ్ అడ్రెస్. అలాంటి దర్శకుడు, తనదైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకునే విజయ్ సేతుపతితో కలిసి ‘స్లమ్ డాగ్’ను తెరకెక్కించడం అంటే కథ, పాత్రలు చాలా డిఫరెంట్‌గా ఉండబోతున్నాయన్న అంచనాలు పెరిగాయి.

# బాక్సాఫీస్‌పై ‘ధురంధర్’ దూకుడు .. ఆరవ వారంలోనూ సరికొత్త మైలురాయి




రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన స్పై యాక్షన్ థ్రిల్లర్ ధురంధర్ బాక్సాఫీస్ వద్ద తన జోరు ఇంకా తగ్గించలేదు. విడుదలై ఆరు వారాలు పూర్తయినా, ఈ సినిమా కలెక్షన్ల పరంగా రోజుకో కొత్త రికార్డును నమోదు చేస్తూ ఇండియన్ సినీ పరిశ్రమలో అరుదైన ఘనతలు సాధిస్తోంది. ముఖ్యంగా విడుదలైన 42వ రోజున కూడా భారీ వసూళ్లు రాబట్టి సినీ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఇండియన్ సినిమాల చరిత్రలో 42వ రోజున అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా ధురంధర్ నిలవడం విశేషం. జనవరి 15న మాత్రమే ఈ చిత్రం సుమారు రూ.3 కోట్ల నికర వసూళ్లు సాధించింది. ఇంతకు ముందు ఈ రికార్డు ఛావా (రూ.1.35 కోట్లు) పేరిట ఉండగా, దాన్ని భారీ తేడాతో ధురంధర్ బ్రేక్ చేసింది. ఈ సినిమా థియేటర్లలోకి వచ్చిన మొదటి రోజు నుంచే బలమైన పాజిటివ్ టాక్ తెచ్చుకుంది. రూ.28 కోట్ల ఓపెనింగ్‌తో మొదలైన ఈ చిత్రం, తొలి మూడు రోజుల్లోనే వంద కోట్ల మార్క్‌ను దాటేసింది. మొదటి వారాంతం ముగిసే సరికి దాదాపు రూ.103 కోట్ల వసూళ్లు నమోదు చేసి ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తొలి వారం మొత్తం కలెక్షన్లు రూ.207 కోట్లకు పైగా ఉండటం ఈ సినిమాకు ఉన్న క్రేజ్‌ను స్పష్టంగా చూపించింది. రెండో వారం వచ్చాక కూడా గ్రాఫ్ పడిపోకుండా మరింత బలంగా నిలిచింది. ముఖ్యంగా వీకెండ్లలో ప్రేక్షకుల తాకిడి పెరగడంతో 9వ, 10వ రోజుల్లో రికార్డు స్థాయి వసూళ్లు నమోదయ్యాయి. రెండో వారం ముగిసే సరికి మరో రూ.250 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చాయి. ఆ తర్వాత మూడో, నాలుగో వారాల్లోనూ సినిమా స్థిరమైన రన్ కొనసాగిస్తూ వరుసగా రూ.172 కోట్లు, రూ.106 కోట్లకు పైగా వసూలు చేసింది. ఐదో వారం, ఆరవ వారాల్లో కొత్త సినిమాల పోటీ ఉన్నప్పటికీ ధురంధర్ తన స్క్రీన్లను నిలబెట్టుకుని మంచి వసూళ్లు రాబట్టింది. 39వ రోజు నుంచి 42వ రోజు వరకూ రోజుకు రూ.2 నుంచి 3 కోట్ల మధ్య కలెక్షన్లు రావడం ఈ సినిమాకు లభించిన అరుదైన ఘనతగా చెప్పుకోవచ్చు. ఇప్పటి వరకు దేశీయంగా ఈ చిత్రం దాదాపు రూ.817 కోట్ల నికర వసూళ్లు నమోదు చేయగా, భారతదేశ గ్రాస్ కలెక్షన్లు రూ.976 కోట్లకు చేరుకున్నాయి.




# 4 రోజుల్లోనే ‘మన శంకరవరప్రసాద్‌గారు‘ రికార్డు

‘మన శంకరవరప్రసాద్‌గారు‘ డబుల్ సెంచరీ కొట్టారు. చిరంజీవి ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ మూవీ మన శంకరవరప్రసాద్‌గారు. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నయనతార హీరోయిన్‌గా నటించగా విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో యాక్ట్ చేశాడు. సంక్రాంతి స్పెషల్‌గా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా తొలిరోజే బ్లాక్‌బస్టర్ టాక్ సంపాదించుకుంది.

**డబుల్ సెంచరీ**

రెండురోజుల్లోనే సెంచరీ (రూ.100 కోట్లు) కొట్టిన ఈ మూవీ ఇప్పుడు నాలుగురోజుల్లోనే డబుల్ సెంచరీ (రూ.200 కోట్లు) మార్క్‌ను చేరుకోవడం విశేషం. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. ‘థియేటర్లలో విజిల్లు.. బయటేమో హౌస్‌ఫుల్ బోర్డులు.. రెండువందల కోట్ల కలెక్షన్స్ ఇచ్చిన ప్రేక్షకులకు శతకోటి వందనాలు‘ అంటూ చిరు– అనిల్ పోస్టర్ రిలీజ్ చేసింది. ఈ వీకెండ్ పూర్తయ్యేసరికి సినిమా మరిన్ని రికార్డులు తిరగరాయడం ఖాయంగా కనిపిస్తోంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com